UNIVERSAL LIBRARY
OU_206049
UNIVERSAL LIBRARY

OUP—881—5-8-74—15,000.

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T81 Accession No. T731

Author B13B13 బద్దె భూపాలుడు

Title బద్దెనీతులు. 1917

This book should be returned on or before the date last marked below.

అవిఘ్నమస్తు.

శుభమస్తు.

# బద్దినీతులు.

## రాజనీతిప్రకరణము.

శ్రీరామారమణీయు ను
మారామారమణు వాగ్రమాహృదయేశుఁ
గోరి మురారిఁ బురారి న
ఘారి హృషీకేశు నీశు నజుఁ గొల్తు మదిన్. 1

క. రాజవరమకుటమణిగణ
పూజితపదయుగుఁడ హేమభూభృద్ధైర్య
భ్రాజితుఁడ బద్దనాఖ్యుఁడ
రాజోచితనీతు లొప్ప రచియింతుఁ దగన్. 2

చ. నయమునఁ గాని భూమిప్రజ నమ్మదు, నమ్మనఁ గాని యర్థసం
చయమును దంత్రవృద్ధియును సాగదు, సాగినఁ గాని శత్రులన్
బయికొని యోర్వరాదు, రిపుపక్షమణంగినఁ గాని భూమి న
క్షయముగ నేలరా దనిరి కార్యచతుర్ముఖ బద్దిభూపతీ! 3

క. న్యాయము ప్రజ పెక్కువకు ను
పాయము, ప్రజకల్మి సిరి కుపాయం బగుటన్
న్యాయమె భండారము నర
నాయకులకు నండ్రు కీర్తినారాయణుఁడా!

క. మేదిని కనురాగము సం
పాదించి కృతార్థుఁ డైనపతికిని విషయా
స్వాదన భూషణ మగునప
వాదము పరపతి కుదారవైరోచనుఁడా!

క. పత్ని ధరిత్రియ పురుషులె
రత్నము లెప్పుడును; బురంధ్రిరత్నములు శిరో
రత్నము లవనీపతులకుఁ
బత్నులె? రత్నములె? పరగ బద్దనరేంద్రా!

క. ప్రజఁ దల్లి పెంచువిధమునఁ
బ్రజలం బతి పెంచు నదియె, పదపడి తల్లిన్
బ్రజప్రోవు సందియము, పతి
ప్రజప్రో పది నిక్కువంబు బద్దినరేంద్రా.

క. నమ్మి ప్రజ మూఁగు బొంకమి
నమ్మికకును సాక్షి గాఁగ నరపతి వచనా
కిమ్మయి నడపుచు లోకము
నమ్మింపఁగవలయుఁ గీర్తినారాయణుఁడా!

చ. గనులు కృషిప్రపంచ మరికప్పము సుంకము గోకులంబు నం
దనవనముల్ జలస్థలపథిస్థవణిక్క్రియ దుర్గరక్షణం
బనఁగలయున్నిమార్గముల నర్థము రోయక కేవలంబ కా
పున పాలియించు రాజుసిరిపొందునె? రాజమనోజభూభుజా! 9

క. జనపతి తనప్రజభారము
తనముఖమున నడపికొనక తక్కినఁ బాలియుం
డిని చెరుతు రతనియిల్లును
జనువారును బ్రజ నరేంద్రచతురాననుఁడా. 10

క. అనుజులు తనుజులు గురుజను
లనుఁగులు బంధులు ప్రధాను లని సిరిపాత్రిఁ
జనుఁగాని యాజ్ఞపాత్రిఁ
జన దధిపతికిన్ వివేకచతురాననుఁడా! 11

క. సకలవ్యసనికిఁ జుట్టము
నకు మంత్రికి నిష్టభృత్యునకు నజ్ఞకు నో
జ్ఞకు బోటుకానికర్థా
దికమిచ్చుట చనదు నయగతిన్ బద్దెన్నృపా! 12

క. సాధింపఁ గడిది శత్రుల
సాధించినఁ బతికి వృథ, నిజక్షితి జనులన్
బాధించుకంటకులఁ బరి
శోధింపనినాఁడు నన్నెచోడనరేంద్రా! 13

క. క్షితిజనులకుఁ బరిజనులకు
సతతముఁ బ్రగ్గడను జూపు చనదు ధరిత్రీ
పతి ప్రెగ్గడయై ప్రగ్గడఁ
బ్రతిహస్తునిఁ జేయవలయు బద్దినరేంద్రా. 14

క. అతిమహిమోన్నతియును సం
పతియును సత్యార్థమార్గభారనిమగ్న
స్థితియును దంత్రము మంత్రికిఁ
బతి యిచ్చుట నీతి గాదు బద్దినరేంద్రా. 15

క. మానుగ భూపతి యుపశమ
హీనుఁ జెలిం జేసి మంత్ర మెఱిఁగించుట యా
జ్ఞానము పతి పతితునకును
శానన మిచ్చినవిధంబు బద్దినరేంద్రా. 16

క. వక్రిని బతి యన్యోపా
యక్రియలను జక్కఁ జేయునది దానను ని
ర్వక్రంబు కాని తుద దహ
నక్రియ తథ్యంబు కీర్తినారాయణుఁడా. 17

క. క్రూరుఁ బ్రజ విడుచు, నోడఁగ
నేరదు సౌమ్యునకుఁ గాన నృపతి ప్రజను సా
ధారణరూపంబున నను
ధారకుఁడై మెలఁగవలయు బద్దినరేంద్రా. 18

క. పరశక్తియు నిజశక్తియుఁ
బరికింపక తొడరువెల్లభంగమునకుఁ బ
ట్టొరులం దన్ను నెఱుంగుట
పరమజ్ఞానంబు పతికి బద్దినరేంద్రా. 1

క. *బలవర్గము సామంతుల
బలమున కగ్గలము గన నృపాలున కొప్పున్
బలిమి, పెరనృపతి కాజ్ఞా
బలసంపద యెంతదన్ప బద్దినరేంద్రా. 2

క. స్ఫురితరుచిరత్నచామీ
కరవీజనధారణములు(1)గా వొప్పునకుం
బరివారము మెయిలక్ష్మియ
నరపతులకుఁ దొడవు కీర్తినారాయణుఁడా. 2

క. స్వాయత్తుఁ డుత్తముండు ప
రాయత్తుం డైనభూతలాధీశునకున్
స్వాయత్తుకన్న మేలుభ
యాయత్తుం డండ్రు దశదిశాభరణాంకా. 2

క. పరికింపనీతిమార్గము,
నరపతులకు నెల్ల బహుజనద్వేషముగా
దొరకొనియెడిలాభంబులు
పరిహరణీయంబు లండ్రు బద్దినరేంద్రా.

---

(1) కారణములు. * తలవర్గము.

# బద్దినీతులు.

ఇది దేశం బిది కాలం
బిది యాయం బిది వ్యయంబు నిది సంపదనా
కిది శక్తి యనువిచారము
వదలమి మతి పతి కుదార వైరోచనుఁడా. 24

పదను దొరకొనుఁడుఁ జెచ్చెర
వదలక వెదవెట్టు హాలికవర్గముకరణిం
బదను దొరకొనుఁడుఁ జెచ్చెర
వదలక కార్యంబుఁ దీర్పవలయుఁ బతికిన్. 25

భూపగుణ మల్గి చెరుపఁగ
నోపుట, కరుణించి మనుపనోపుట, జడుఁడై
కోపప్రసాదగుణములు
చూపనిపతి పతియె? నన్నెచోడనరేంద్రా. 26

కోపప్రసాదములలోఁ
గోపము చూపుచుఁ బ్రసాదగుణ మేమొదలన్
జూపనినృపతిం గొలిచిన
పాపమునకు మేర యెద్ది? బద్దినరేంద్రా! 27

తాను దయఁ బెద్దమనిచిన
మానిసిఁ బతి తగినయెడల మన్నింపమి య
జ్ఞానము తనమనువు గజ
స్నానం బగుమీఁదఁ గీర్తినారాయణుఁడా. 28

చ. నవసినవారి, బ్రిస్తవమునన్ మృతిఁ బొందినవారివారి, నా
హవముఖవీరులం, జనులయందు బ్రగల్భుల, వేరులేనిబాం
ధవుల, వివేకులం బుధులఁ, దప్పనికాపుల భక్తియుక్తులన్
ధ్రువముగఁ బ్రోవలేని నృపతుల్ కుపతుల్ పరవక్షభైరవా

క.*తనకెక్కుడనుండియు ద
క్కనిభృత్యుల మనిపి చెరువఁగావలదు ప్రియో
జనమునకుఁ దగినమేలి
చ్చునది నరేశ్వరుఁడు నన్నెచోడనరేంద్రా. 3

క. మనుపఁ గొఱయేని జీతము
తనియఁగ నిచ్చునది యెంతదయ గలిగియు నే
రనివాని నెఱతనమునకుఁ
జొనుపుట దుర్నయము నన్నెచోడనరేంద్రా. 3

క. దోషములేకయు నలిగెదు
రోషాయత్తునకు నెవ్వరును వెఱతురు ని
ర్దోషద్రోహికిఁ బామున
కీషద్భేదంబుగలదె?(1) యేమిట నైనన్. 3

ఉ. న్యాయముదప్పనా నృపతినాఁడు సమస్తముఁ బాపు, నజ్జనుల్
వాయుదు నూరువాడు, కులభామినివాయుదు నిల్లువాడు, లేఁ
బ్రాయపురూపసంపదలువాయుఁడు దేహమువాడు, ధర్మముల్
వాయుఁడు మూఁడులోకములుఁబాడగు నన్ననగంధవారణా.

---

(1) కీషద్వేషంబుగలదె; ద్వైషమ్యము న్నె. * కెక్కటినుండి.

౩. మండలనాథునాజ్ఞకు సమస్తజనంబులు నోడి పాడిమై
నుండక మీఱఁదప్పి బలియుం డబలుఁ మననీక పెద్దమీ
నొ్ర్కండిక మీనుఁ ద్రిమింగుక్రియఁ గ్రొవ్వునఁ జంపుచునుండెనేనియ
మ్మండలమేల నిల్చు మతిమంతులకుఁ బరపక్షభైరవా. 34

౫. వెరవరిగానివాని కడువేసరుచుండెడువాని, మాటలన్
సరసుఁడుగానివాని, మతిచాలనివానిని, లంచమిచ్చినన్
బారసినవానిఁ, బోవునెడఁబొ్రద్దులువుచ్చినవాని, భీతునిన్,
బరుసనివాని, రాజు పనిపంపుటకీడు వివేకభూషణా. 35

నేరమి [దొడరినదిద్దఁగ
నేరకయుం] డెడి విరక్తనృపతిని గొలువం
దూరస్థులు గాకుండెడి
వారలు దుర్మతు లుదారవైరోచనుఁడా. 36

. రాజుల నతిక్రమింపఁగ
భూజనులకు భయము పాడిబారయకయుండన్
రాజులు వెఱతురు గావున
రాజులకుం బాడి రాజరాజమనోజా. 37

. అలుగుచుఁ జెరుపఁగనయ్యొడు
కొలఁది విచారింప కెత్తికొని యొరులకుఁ దో
నలుగుట తన కలుగుట యా
యలుకయు నిధనంబు దశదిశాభరణాంకా. 38

ఉ. వారనియల్కఁజేసి బలవంతుఁడు (1)పైకొని విగ్రహించినన్
దూరము వోవుటొండె వినతుండయి వానినచొచ్చుటొండెఁగా
కీరసమెత్తికోల్ మతివిహీనత నేనుఁగుతోడఁ దా పెనన్
బోరుట; నీతిమార్గ మిది భూనుత రాజమనోజభూభుజా. 39

క. ఎందును గార్యవిచారము
డెందము గలవాఁడె తీర్పు డెప్పరమైనన్
డెందము గలఁగదు గావునఁ
బందకు మతివుట్టదండ్రు బద్ధినరేంద్రా. 40

క. ఆప్తు నవివేకి నొల్లర
నాప్తుని విద్వాంసు నొల్ల రార్యులు మంత్రి
వ్యాప్తికి మంత్రి వివేకియు
నాప్తుఁడుఁ గావలయు దశదిశాభరణాంకా. 41

క. ఆప్తు లెఱింగిన, నాప్తుల
యాప్తు లెఱుంగుదురు తత్తదాప్తశ్రవణ
ప్రాప్తమగుచుండుఁ గావున
నాప్తపరంపరను మంత్రమవియున్ బతికెన్. 42

క. ఆద్యావస్థనె రిపులను
ఛేద్యుల జేయు(నది) తడవు సేయుటయు(2)నఖ
చ్ఛేద్యము ముదిరి కుఠార
చ్ఛేద్యం బగు(నండ్రు) రాజసిద్ధాంతవిదుల్. 43

(1) పైదను. (2) సిద్ధయాపియఁనఖ.

క. ఆయంబు వ్యయము నొడిచిన
శ్రీయగు, సమమైన దళము చెడకుండు, వ్యయం
బాయమును నొడిచెనేనియుఁ
బాయదు పేదఱిమి సార్వభౌమునికైనన్. 44

క. నోసితనవలన డెందము
గాసిల్లినవానిఁ జెట్టఁగావగవక తా
నాసన్నవర్తిఁ జేయుట
మోసము పతికండ్రు సిద్ధముగ బద్దినృపా. 45

క. పతికంటె నబల వసుమతి;
సతి పతి లేకున్నఁ జెడుట స్వల్పమె, ధాత్రి
పతిలేనినాఁడు సద్య
శ్చ్యుతి వసుమతి కండ్రు నన్నెచోడనరేంద్రా. 46

క. నాయకవిరహితమును బహు
నాయకముఖ్యమును బాలనాయకమును స్త్రీ
నాయకమై(1) చెడు సిరి నర
నాయకులకు నండ్రు కీర్తినారాయణుఁడా. 47

క. పరదోషకథావాదము
పరపీడోత్పాదనంబు బలిమిఁ బరస్త్రీ
హరణము సుఖముగ మనుపతి
పరమోత్పాతంబు ప్రజకు బద్దినరేంద్రా. 48

(1) నాయకమునఁ జెడు.

గద్య:-ఇది శ్రీలక్ష్మీవల్లభపాదపద్మారాధన
కమలాప్తకులపవిత్ర నన్ననగంధవారణ
రాజమనోజరాజాంక బద్దెనాఖ్య
ప్రణీతం బైననీతిసారంబందు
రాజనీతిప్రకారం బన్నది
ద్వితీయాశ్వాసము. *

శ్రీ శ్రీ శ్రీ

---

* ప్రథమాశ్వాసము లేదు. పోయినది. తక్కినరెండుప్రకరణముల చివరను "ఆశ్వాసము" నకు బదులుగా "అధికారము" అనియున్నది. ప్రథమాధికారమునఁ గవివంశవర్ణనాదు లుండనోపును.

అవిఘ్నమస్తు.

శుభమస్తు.

# బుద్ధినీతులు.

## సేవకనీతిప్రకరణము.

శ్రీతన్వీభూషిత(1)వి
ద్యాతిశయోన్నతుఁడ బుద్ధినాఖ్యుఁడ బుధసం
ప్రీతమనస్కుఁడ సేవక
నీతులు వివరింతు సభ మనీషులు మెచ్చన్. 1

క. పనివినినఁ గొలువవలయును
బనివినఁడే తనకుఁ దానఁ బనివినవలయున్
బనివిననిన్నృపతిఁ గొల్చిన
మనుఁజుడు మనుజాధముండు మహిబుద్ధినృపా. 2

క. ధాత్రీకుటుంబకత్వజ
గతాత్రిణనిసర్గమతులు గావున శుద్ధ
క్షత్రియు లుండఁగ నొరుల న
పాత్రుల నమ్ముదురె బుధులు బుద్ధినరేంద్రా. 3

ఉ. అచ్చగనాప్తుఁడయ్యుశుచియయ్యుమహాహితుఁడయ్యుఁబంచినన్
జొచ్చితఁ గ్రచ్చఱఁగ పనిసేయఁగనోపియు విద్యగల్గియున్
మెచ్చఁగ నర్థమిచ్చియును మిక్కిలి బీరము గల్గియున్ భటుం
డిచ్చ యెఱుంగఁడేని పతి కేవయుగున్ బరపక్షభైరవా. 4

---

" (1) తన్వివిభూషిత.

క. పతి కలిగి తానె పొలియును
పతి నలిగించియును దాని భంగమునొందున్
బతి మతమెకాని భటునకుఁ
బతితో నాగ్రహము చనదు బద్దిన రేంద్రా. 5

క. పతి యిమ్మకాని భృత్య
ప్రతతికిఁ దనయిమ్మచనదు పరునని కార్య
స్థితి యిమ్మెకాని భూతల
పతికిన్ దనయిమ్ము సనదు బద్దిన రేంద్రా.

క. నరపతి ప్రస్తవమునఁ దన
(1)పరిభవమునఁ దక్కఁ నొందుపట్లను సేవా
పరులకు నిజాత్మరక్షా
పరతయు రమణీయమండ్రు బద్దిన రేంద్రా.

క. అలిని భృత్యునిఁ దగ దయ
నేలినపతి పెద్దయ(గును); నేర్పతి(యింటన్) (2)
మాలుదు తలిదొల్లనినాఁ
డాలూర్వశియైన భృత్యుఁ డర్జునుఁడైనన్.

చ. అఱమరలేక పెద్దయొడ నక్కఱదీర్చినయట్టినట్టిమున్
తటిఁ దగనీనిచోట నుపతాపముసేయక కూడుకోమలిన్
నెఱయఁ గ్రుక్కుమం జెఱఁగి నెయ్యముఁ జేసినయట్టిభూపతి
మఱతురె కోటిజన్మముల మానగుణోన్నత బద్దిభూపతీ.

---

(1) పరిరంభము. (2) నేర్పరికిం జెలెన్.

క. దొరతనము వలయు నొండెను(1)
సిరివడయఁగ వలయు నృపతిచే భృత్యులకున్
(2)దొరతనము సిరియు వెలిగా
నరపతి తలమొలుక ముద్దె నయతత్త్వనిధీ. 10

క. కెలసము సేసియు నవసియుఁ
గొలిచినఁ గొదవల్లయేనిఁ గువలయ(పతిదా)
కొలువేల యుత్తరోత్తర
ఫలసారమె రాజసేవ బద్ధినరేంద్రా. 11

ఉ. జీవితమీఁదు, మూఁగడవఁజేసినవృత్తిఁ గ్రమక్రమంబునన్
బోవఁగఁజూచుఁ, దేజమునఁబుట్టెడులాభము దప్పఁజేయు,(4) స
ద్భావము బొంకుగాఁ దలఁచుఁ, బాయక నేరమె రోయుఁగావునన్
సేవకులన్ విరక్తనృపుసేవ విషజ్వలరాశిముంపడే. 12

సతియును బతియును జెలియును
వితథంబుగఁ బలికిరేని విడువఁగవలయున్
సతియుఁ దిలోత్తమయైనను
బతి యింద్రుండైనఁ జెలియుఁ బ్రాణంబైనన్. 13

వెడమతియై యుదారగుణవీరగుణంబులు బీజమాత్రమే
ర్పడినను నీగిపోటుఁ గలపందగు, దానగుణంబు లోభికిన్,
బొడవఁగ నోడుభీతునకు బుద్ధిగ నెవ్వఁడు చెప్పుచుండఁగాఁ(5)
దొడరినమంత్రి తాన పగతుండగు సన్నగంధవారణా. 14

(1) దొరవడయవలయునొండెను. (2) దొరయును. (3) పతులన్ గొలచేల.
(4) దప్పు × ×; దవ్వుసేయు. (5) బుద్ధిగ నెప్పుడు నొప్పుచుండఁగా.

క. చనవున బలిమిని మదమున
జనపతి తమ్ములఁ దదాప్తజనముల నెడఁగా
మను చుండెడుప్రెగ్గడకును
మును మొలఁగిన మెలకువకును ముప్పగుఁబిదపన్. 15

క. నరపతిలక్ష్మీవిద్యా
పరిణతి, చతురులకు వీరభటులకు సేవా
పరులకుఁ దక్కఁగఁ దక్కొ
వ్వరికి నగోచర ముదార వైరోచనుఁడా. 16

క. చేరి తన చెలులుఁ జుట్టలుఁ
గోరి యభీష్టములు పంచికుదువనిసిరి ని
స్సారము నిరర్థకంబు వి
*చారింపఁగ నెపుడు దశదిశాభరణాంకా. 17

క. తలవెండ్రుకలందఱుచు
ట్టలుఁ దోఁతురు లక్ష్మిఁ దోఁచుటయుఁ బాయుడుఁ; దోఁ
బలుకరుగావున లక్ష్మి
లలనయ చుట్టంబు మనుజులకు బద్దినృపా. 18

చ. సిరిగల(చోటమేనఁ దనజీవముఁగల్గినచోటఁ గాలముల్)
దిరుగనిచోటఁ దేజమెడఁ ద్రొవ్వనిచోటను దుఃఖ‡సంఘముల్
పొరయనియట్టిచోటఁ దగఁ బుద్ధి దలంచి పరోపకారముల్
తిరముగఁ జేసికాక యవితీఱినఁ జేయను ధాత శక్యమే. 19

---

* పరికింపఁగ. ‡ దగ్ధసంఘముల్

ఉ. దానగుణంబ మెన్నఁగఁ బ్రధానగుణంబది మున్నుగల్గినన్
గాని విశిష్టమై పురుషకారము నిల్వదు లోభి[నాఁగఁజ
న్నేసి]యశంబు[నత్త్వమునహిష్ణుతయున్ విభవంబువిద్యయున్
మానము బీరమున్ దనువు మన్ననయున్] వృథ బద్దిభూపతీ.

క. తగఁ బ్రోచువాఁడె జనకుఁడు
తెగఁబల్కినవాఁడె వెట్టి ధీరుండై యి
మ్ముగ మనుచువాఁడె చుట్టము
జగమున నరులకు వివేకచతురాననుఁడా. 21

చ. ధరణిపుఁ డాజ్ఞచే నరుఁడు దైవముచే దయివంబు మర్త్యుచే
సురతము ప్రౌఢచేఁ బలుకుసూనృతిచేఁ గులమాత్మవేదిచేఁ
బరు లుపకారిచేఁ గలిమి బంధులచే దొర ధర్మబుద్ధిచేఁ
బురుషుఁడు తాల్మిచే మహిమ పుణ్యముచే వెలయున్ యశోనిధీ.

ఉ. చేతులు వత్సరూపమునఁ జేకొనఁజేసి యభీష్టవస్తుసం
ఘాతము లెప్పుడున్ గురియు కామదుఘత్వశుభప్రసిద్ధి ధా
త్రీతలధేనువుండఁ దగ తీఱమి కన్యుల నాశ్రయించిత్ర
ష్ణాతుగులైనఁ జొప్పడునె యర్థము రాజమనోజభూభుజా. 23

గద్య:—ఇది శ్రీలక్ష్మీవల్లభ పాదపద్మారాధన కమలాప్త
కులపవిత్ర నన్నగంధవారణ రాజమనోజరా
జాంక బద్దెనాఖ్యప్రణీతంబైన [నీతిసారంబు
నందు] సేవకనీతిప్రకారం బన్నది తృతీ
యాధికారము.

అవిఘ్నమస్తు.

శుభమస్తు.

# బద్దినీతులు.

## లోకనీతిప్రకరణము.

క. భానుకులదీపకుండను
భూనుతవిక్రముఁడ బద్దిభూపతిఁ గవిస
న్మానితుఁడ లోకనీతులు
నేనర్థినొనర్తు నధికనిపుణత్వమునన్. 1

క. ఆపద్వినీతులగుదురు
కాపురుషులు పరమపురుషకారగుణుల్ శ్రీ
ప్రాపింపవినీతులగుదు
రాపద్దశకంటె దశదిశాభరణాంకా. 2

చ. పిసిడియ కష్టుఁ, డాజిముఖభీతుఁడె బూతు, కృతఘ్నవృత్తికిం
విసువనివాఁడె మాలఁ, డవివేకియ చీకు, శఠుండ (1)(దొంగ,)దు
ర్వ్యసనియ కాతరుం, డనృతవాదియె(2)కట్టిడి, మూర్ఖచిచ్చు, ఛాం
దసుఁడె మృగంబు, కొండియుఁడె దాయ, దరిద్రుఁడె వేదు
(3) [రెయ్యెడన్. 3

క. స్థిరమతియనఁగా భువిజను
పురుషునినమ్మునది పెక్కుబుద్ధులమైనా
సరవెల్లిపొడలుసూపెడి
(4)నరుపొరుగేమిటికిఁ గీర్తినారాయణుఁడా. 4

---

(1) సోమరివ్యసనియ. (2) కల్లరి. (3) రయ్యెడన్. (4) నరుపొరుపేమిటి.

క. బలిమికిఁ బాడి తపంబున
కలుగమి, సిరి(1)కోర్పు, విద్యకభిమానము, వా
గ్బలమునకు బొంకువోరయమి,
కులమున కాచారమొప్పఁ గొమరురభీమా. 5

క. హీనునకును బలిమి, పరా
ధీనునకు సుఖంబు, దుర్మతికి రిపుజయము, మ
జ్ఞానికి బరమును, (2)నలిగెడు
వానికి సైరణ యసంభవము బద్దినృపా. 9

క. అలుకయ పగ, సౌజన్యమె
చెలి, (3)మానయ కష్ట, (4)మప్ప సెగ్గము, విద్యా
(5)బలమే శీలము, (6)రాజ్యము
(ఫలమాజ్ఞయ) యండ్రు (బుధులు) బద్దినరేంద్రా. 7

చ. కులముకుపుత్రుచేఁ, జెలిమికూర్పమిచేఁ,దనయుండుముద్దుచేఁ,
బలుకనృతంబుచే, (7)బిడెముపానముచే,మునిసంగమంబుచే,
వలనుప్రతిజ్ఞచే, దోరవివాదముచే, (8)గుణమొప్పు లేమిచేఁ,
గలిమిమదంబుచే, మది వికారముచేఁ, జెడు బద్దిభూపతీ. 8

క. కులమాచారమె చెప్పును
గలిమి శరీరంబె చెప్పఁ గలవిద్యలు దాఁ
బలుకుబడి చెప్పఁ గూరిమి
కొలఁదులు కూటంబె చెప్పఁ గొమరురభీమా. 9

(1) కోప్పు. (2) కొలిచినవానికి. (3) మాసుట. (4) ముప్ప. (5) బలము. (6) రాజ్ఞా. (7) సెలఁత. (8) మొప్పు.

క. జూదము, సహాగృవాసము,
వాదము, కరిసనముపొత్తు, వడ్డియు, దొడరన్
గాదమలోనను విరసో
త్పాదనకారణములందు బద్ధినరేంద్రా. 10

ఉ. వట్టము లంచముంగువయు వైద్యముజోస్యమునొజ్జకూలియున్
జట్టియుబొట్టకూలియును (1)జాగము భోగముపన్నిదంబు(2)చే
పట్టుటయున్ (3)గవిత్వమును పన్నును సుంకము నాడిగోలు నే
పట్టునఁగోలుపోయి తరివాసినఁ జేరదు బద్దిభూపతీ. 11

క. పరిభవము దొడరు నెడలను
సురతమునన్ దక్క నెల్లచోఁ బురుషున కా
భరణము సైరణ, సతికా
భరణము లజ్జాగుణంబు బద్దినరేంద్రా. 12

క. దొరలేనివానివిద్యయు
దరిద్రుమహిమయును మూర్ఖతపమును పాడిన్
బొరయనిరాజ్యము మిగులన్
బరికింప నిరర్థకములు బద్దినరేంద్రా. 13

క. ఒరుని ల్లరిగెడుకాంతకు
వరపున కనురక్తయైన వనితకు విషయా
తురలై (4)క్రుమ్మరు సతులకుఁ
బరిభవములు వచ్చునండ్రు బద్దినరేంద్రా. 14

---

(1) సాగము. (2) చేపట్టలమున్. (3) కవిందుగెలును. (4) క్రమ్మరు.

క. సందియము లేమి వ్రాలకు
నందము; పురుషానుకూల యగుట కులస్త్రీ
కందము, మగవానికి నిజ
మందము, మరియాద పతికి నందం బెంచన్. 15

ఉ. సున్నము లేని వీడ్యమును జూడఁగ రంజన లేని వేశ్యయున్
వెన్నెల లేని రాత్రియును వేదము శాస్త్రము లేని విప్రుఁడున్
జన్నులు లేని జవ్వనము చంద మెఱుంగఁగ లేని కావ్యమున్
మన్నన లేని రాజ్యమును మానుగ నొప్పదు బద్దిభూపతీ. 16

క. సిరికి రుచి శైత్యంబా
హారమునకు వేడి శుచియు నంగజకేళిన్
దారుచి యనుకూలస్త్రీ
సారంబగు చెలిమి రుచి రసజ్ఞుల కెల్లన్. 17

ఉ. తక్కువ పేదవాని తగుదానము దానము, (1) పెద్దదారిలో
నెక్కటిబూని యగ్గలిక నేగు చలంబు చలంబు, పోరిలోఁ
బెక్కువిధంబులం బొడుచు బీరము బీరము, రాత్రియేకతం
బొక్కని యాలు పైఁబడిన నొల్లనిశౌచము శౌచ(2)ముర్వరన్.

క. నృపదార నిరీక్షణమును
నృపదాసీ సంగమంబు నృపనయవిద్యా
నిపుణు లొడంబడ, రెన్నఁడు
నపయశములు గాన దశదిశాభరణాంకా. 19

---

(1) పెద్దవారిలో. (2) పర్వను.

ఉ. ఒరుసతితోడి కూటమియు నుత్తముతోడి విరోధమున్ మహా
నరపతితోడి హాస్యమును నాగముపై శయనించి నిద్రయున్
గురుల కవజ్ఞగాఁ బలుకు క్రూరులనాప్తులఁ (1) జేసికొంటయున్
మరణము(2) దెచ్చు శీఘ్రగతి మానగుణోన్నత బద్ధిభూపతీ.

చ. పలువురతోడి విగ్రహము బాంధవవర్గముతోడి గర్వమున్
గులసతితోడి పోరు కడుక్రూరునితోడి సఖిత్వమున్ మహా
(3)బలయుతుతోడి రాపు పరభామలతోడి రహస్యభాషలున్
దలఁపఁగ హానికార్యములు తప్పవు సన్నుతగంధవారణా. 21

క. రిపుపొత్తు పాముపొత్తును
గపటుండగు విప్రుపొత్తు గడుసరిపొత్తున్
విపరీతభార్యపొత్తును
నెపమునఁ దా విడువకున్న నేరమువచ్చున్. 22

క. కడఁగి యగోచరవస్తువు
వడయుదునని కడుఁ బ్రయాసపడఁ దొడఁగి జడుం
డెడపని మానోనువేదనఁ
బడు గీడ్పడు బేలనాఁగఁ బడు నిడుమఁ బడున్. 23

ఉ. ఏనుఁగు దోమఁ జేయు, గుణహీను గుణోన్నతుఁ జేయు, సింహమున్
బూని యజంబు సేయు, మగపొల్ల బరాక్రమశాలిఁ జేయు, స
న్మానుని హీనుఁ జేయుఁ గడుమందునిఁ జాలవివేకిఁ జేయుఁ, దాఁ
గాన ధరిత్రి దైవమును గాదనరాదు వివేకభూషణా. 24

(1) జేయువారికిన్. (2) వచ్చు. (3) బలియుర.

క. చెడినట్లయుండి మనుదురు
చెడని తెలిగుననునుండి చెడుదురు మనుజుల్
చెడితినని (1)వగను జెడనని
(2)కడుపీగును జెందఁ జెలుకగల మనుజుఁ డిలన్. 25

క. ఒనరఁ బురాకృతఫలమున
కనురూపము చిత్తవృత్తి యగుటను కర్మం
బనునూది పిఱుఁదతాఁ బ్రై
చనుమతి, దనవశముగాదు సర్వజ్ఞునకున్. 26

క. ఎట్టిది పురుషుపురాకృత
మట్టిదమతి సంభవించు నట్టిరచెలులున్
జుట్టలు నగుదురు కర్జం
బట్టిదవర్తిలు కడఁక యట్టిదపుట్టున్. 27

చ. కరిసన మొప్పఁజేసి కడకన్ నృపుఁగొల్చిన జూదమాడినన్
దరిసిన(3)నిల్లుదోసి పరదేశముఁబోయిన విద్యగల్గినన్
సిరి దనపూర్వజన్మమునఁ జేసినయంతియకాక కల్గునే
పొరలిన మిట్టిపడ్డఁ దలపోఁతలువోసిన వెచ్చనూర్చినన్. 28

. దుష్టజన (4)నిగ్రహంబును
శిష్టపరిపాలనంబుఁ జేసినపతికిన్
దృష్టము (5)గానఁగఁబడదా
దృష్టము సాధింప నొందు (6)దీక్ష లవేలా? 29

---

(1) వగవ. (2) విఱ్ఱవీఁగదె. (3) ధాత్రి. (4) విగ్రహంబు. (5) గా
నుమతి యదృష్టము. (6) దీక్షలదేవా.

# లోకనీతిప్రకరణము.

ఉ. వేదముకంటె విద్య మురవిద్విషుకంటెను వేఱదైవముల్
జాదులుకంటెఁ బువ్వులును జాహ్నవికంటెను బుణ్యతీర్థముల్
సోదరుకంటెఁ జుట్టమును జూదరికంటెను బాపకర్ముఁడున్
లేదనుకంటెఁ (1)బాపమును లేదు మహిన్ బరపక్షభైరవా. 30

ఉ. శ్రీవిభుఁ డైన బద్దెవిభు చేసిన (2)నిస్తులనీతిసార ము
క్తావళి శిష్టలోకహృదయప్రియమై యలరారుఁగాత యిం
దీవరగర్భుఁడున్ హరియుఁ దేజమెలర్పఁగఁ జంద్రసూర్యులున్
దేవగణంబులున్ బుధులు దిక్పతులున్ గలయంతకాలమున్

క. ఖ్యాతిగ బద్దెన చెప్పిన
నీతియ కడునొప్పు సకలనీతులలోనన్
భాతియొనర్చుచుభువిలోఁ
బూతసుబుద్ధియు యశంబుఁ బుణ్యము (3)నిచ్చున్. 3

గద్య:-ఇది శ్రీలక్ష్మీవల్లభపాదపద్మారాధక కమ
లాప్తకులపవిత్ర నన్నసగంధవారణ రా
జమనోజరాజాంక బద్దెనాఖ్యప్ర
ణీతంబైన (4)నీతిసారంబందు
లోకనీతిప్రకారం బన్నది
చతుర్థాధికారము.

---

(1) ఁదాపమును. (2) నిధల. (3) గల్గున్. (4) నీతిసాగరంబ.

శ్రీరస్తు

శుభమస్తు. అవిఘ్నమస్తు

# చిత్రాడవేంకటేశ్వరశతకము.

—:o:—

శ్రీ భూదేవీసమేతాయ
భక్తాభీష్టప్రదాయినే
చిత్రాడపురవాసాయ
వేంకటేశాయతేనమః.

విధాయగురువందనం మహితవిఘ్నరాడ్వందనం
మదిష్టసురవందనం తదనుభారతీవందనం
అమందబుధవందనం సకలవిద్వదానందనం
వదామిశతకంబు ధావృషగిరీశ్వరానందనం.

పూర్వంవ్యాసపతంజలి పభృతి భిర్వ్యాఖ్యాస్త్ర షట్కంకృతం
ధాత్రివేదచతుష్టయంవిఖనసాసూత్రంచయద్వృత్తకృతం
తేషాంతత్వపదార్థ వేదినమహాం వేదాంతవంశాంబుధే
రాకాచంద్ర మనంతదీక్షితగురుం వందేశ్రితజ్ఞానదం.

శ్రీమద్వేంకటనాయకార్య పృతసాపాలస్య గురుస్వాజ్ఞయా
యద్వేత్రాగ్రివిచాలనేత్రిభువనం సంరక్షితావస్థితం

ప్రత్యూహాద్రి విభేదనాశనినిభం మోక్షప్రదం జ్ఞానినాం
వందే సూత్రవతీపతిం తమనఘం విఘ్నోపశాంత్యై సదా.

స్మరామి మనసా శ్రియా సకలలోక మాత్రాస్థితం
వదామి వచసా భువాప్యఖిలలోక ధాత్ర్యాశ్రితం
నమామి శిరసా గురుం త్రిజగతాం మనోభీష్టదం
సదా పరిచరామ్యహం వృషగిరీశ మిష్టం విభుం.

శారదామదనే విశారదా శారదాంబుజ విభాసురాననా
శారదేందుధవళా మమాననే సర్వదా వసతు సర్వదాదరాత్.

నచ్ఛాత్రబృందం యదపాంగదృష్ట్యా
షట్ఛాస్త్రవేదాకలనక్షమం స్యాత్
తేభ్యో మహద్భ్యో ఖిలభాసురేభ్యో
నమో నమో భాగవతోత్తమేభ్యః.

శ్రీకృష్ణార్యకృపావలబ్ధ నిగమాలంకార కావ్యాగమ
శ్రౌతాస్మార్తవిధి ప్రయోగనిపుణ శ్రీపద్మనాభార్యజః
శ్రీవైఖానస పాంచరాత్రవిదిత శ్రీవిష్ణుదివ్యాగమప్రాజ్ఞో
నంతసుధీవరో విజయతేయో సాహవిద్యాజకః.

శాఖాయస్యతు తైత్తిరీయవిదితా సూత్రంచ వైఖానసం
గోత్రం గౌతమమేవ కర్మ హవిషాం మార్గ శ్శ్రుతిర్యాజుషీ
శాలోయం నిగమాగమప్రవచనైర్విద్యార్థినాం యాపిత
స్స్వాచార్యస్తు పితాపితామహనిభ శ్శ్రీపద్మనాభాహ్వయః.

శ్రీమద్గౌతమగోత్రజస్య విదుషోనంతార్యనామ్నః కవే
స్తస్యాహం నరసింహనామ విదితశ్శిష్యస్తురీయోనుజః
శ్రీమద్వేంకటనాయకాస్పదమిదం హృద్యం సతాం శృణ్వ
తాం, పద్యానాం శతకం కరోమి విమలం విద్యానవద్యాత్మనాం

యత్రస్థితోసి భగవన్ స్వప్నశైలనాథ
క్షేత్రం తదేవ పరితః ఖలు యోజనాని
పంచాశదేవ పరమపావనమేవ తస్మా
చ్చిత్రాద్రివాసకిముదం సహితే బిలానాత్.

యస్యా వేంకటపక్షిణః ప్రవిదితం కాశీతిసవ్యం మహాక్షేత్రం
పాదగయాఖ్య ముత్తరమ భూత్సింధుః పురస్తాత్పరః
పశ్చాదోధ్యజపంచకాంతికతలేఖండాచగోదావరీసో పూర్వః
ఖలు చిత్రవాడ విదితా వాసస్తతో భూనస్మహాన్.

శ్రీమదాత్రిపురుషోద్భవ స్సుగుణాన్ శ్రీవేంకటాద్రిం
గతస్తత్రాపీన్నిజదైవమే వశరణంప్రాప్తః పునర్లక్ష్మణః
వత్సంగోత్రవధా వతీత్రవిదితన్యాయేన తస్మాద్గిరే
రాయాతస్సచ చిత్రవాడనగరం నూనం సదాసాస్పదం.

చిత్రాద్రిగాత్రమవాసీఘనరుచిరతనుః పార్శ్వయోర్ద్వయోర్యదాభ
శ్రీభూదేవీసమేతః స్ఫురణశశిలసచ్చక్ర శంఖోర్ధ్వపాణిః
ప్రీత్యా శ్రీవేంకటేశో విలసతిచరణౌపశ్యతోరుస్థితాభ్యాం
హస్తాభ్యామాశ్రితేభ్యః ప్రకటితపరజాగాధతాముక్తిదేశః.

హిరణ్యనయనం పురా వినిహతంత్వయా భ్రాతరం
నిశమ్యభయతః ప్రభోసియత వైరిణాం దుర్మదం
హిరణ్యకశిపుం నఖైర్విదళయ న్జగత్కంటకం
సుతమరక్ష యత్తదను వేంకటేశస్వయం.

శ్రీవేంకటేశ్వర మయాక్రియతేద్య
నాతేవిజ్ఞాపనాను మహాతిశుద్ధతాం
దయాళోకృత్వా పరాధమనిశం శరణాగతం
మాంగతక్షత్వ మద్య కృపయా క్షమయాచయుక్తం.

శ్రీవేంకటేశ్వర విభోమయితేనుకంపా
యద్యస్తి సం స్తుతిమహాంకర వాణిశక్త్యా
నోచేత్కథం సురవరైరత్ర సోప్యగమ్యం
బ్రహ్మాదిభిశ్చ వచసః ప్రభవామికర్తుం.

శ్రీవేంకటేశ్వర విభోభవతా ప్రణీతం
కర్మాఖిలం నసుకరంచిద భూదవేద్యం
మత్వావ్యశక్య మితితేభజనం ప్రపత్తిస్సన్న్యస్తవా
దృఢోస్మి చరమం వచనంత వాహం.

శ్రీవేంకటేశ్వర విభోనమయాప్యధీతం
తప్తంతపోనహిహుతం నచనాస్తి దత్తం
ఆరాధనం నవిధినాకృతమేవ తేమాం
చిత్రాద్రివాస కృపయాపరి పాహిదీనం.

శ్రీవేంకటేశ్వరవిభుం జగతీసురాణాం
సంసార మాకలయతాం మననాస్యసారం
హింసాకరాసురత మిస్రనిరాసహంసం
కంసాసురారిమహీశం శిరసానమామి.

శ్రీవేంకటేశ్వర విభోపరి పాహిమాంత్వం
వేదండదైత్యవరదండన పండితస్య
కోదండదండ పరిఖండనశౌండశుండా
దోర్దండమండలసు మండితకాండదండః.

శ్రీవేంకటేశ్వర విభోభవతః ప్రసాదా
త్ప్రాప్తం తనుం చరణయోరజసాప్యహల్యా
త్యక్త్వాధగౌత మమగాన్ముదితాసతీ
తత్పాదారవింద మసిశంకలయామిచిత్తే.

శ్రీవేంకటేశ్వరతు శేశయనన్నికాశ
సాన్వస్యప్రభాహసిత శారదశీతరశ్మిః
సీతాశయాచపి శితాశపినాశనేశ
కీశేశసంశయ నివాస శరాసనోఽసి.

శ్రీవేంకటేశ్వర విభో భవతా చసర్వం
జ్ఞాతం మయానహి మదస్తి సమోఽధికో
వాతాప్రితాప్యయం వాదవనీయ ఇతీహ లోకే
చిత్రాద్రివాస పరిపాలయ మాందయాళో.

శ్రీవేంకటేశ్వరవిభో కరణత్రయేణ
ప్రాయేణయద్దురితమే వకృతం మయాసీత్
తస్మాన్నివారణ కృతే త్వపిచాస్తి శక్తిర్నిష్ఠా
విమోచయతుమాం దురితాత్కృపాతే.

శ్రీవేంకటేశ్వర విభో భవతాహి పూర్వం
మామేకమేవశరణం వ్రజసర్వధర్మాన్
త్యక్త్వాధసర్వ దురితాదపిమోక్షయిష్యేత్వాం
మాంశుచస్త్వమితియా సుకృతప్రతిజ్ఞా.

శ్రీవేంకటేశ్వర నిశమ్యత వప్రతిజ్ఞాం
తత్రిత్వయాదమహం శరణంప్రపన్నః
త్వంమాంతు సర్వదురితాత్పరిమోక్ష
యిత్వాచిత్రాద్రి వాసభగవన్భవ సత్యసంధః.

శ్రీవేంకటేశ్వర భుజాంతరమేవ సద్మయస్యాస్తు
జన్మవసుధాత వదామచాసీత్
యద్వీక్షణాశ్రియ మిదంజగతాంత్రయం
వైబద్ధస్త్వయాంబుధిర బంధిచయత్కృతేతాం.

శ్రీవేంకటేశ్వర విభోదయితాం శ్రియంతాం
రూపేణచేష్టిత గుణైర్భవతోను రూపాం
త్వద్వల్లభాం భగవతీం కృపయా
శ్రితానామిష్టార్థ దాముదధిజాం ప్రణమామినిత్యం.

శ్రీవేంకటేశ్వర విభోకృపణాయమహ్యం
దాతుంత్వ మర్హసిధియం గుణకీర్తనేతే
చిత్రాద్రివాస శరణాగత వత్సలత్వా
త్త్వత్పాదపద్మ మనిశంశరణాగతోస్మి.

శ్రీవేంకటేశ్వర జనార్దన వాసుదేవగోవింద
మాధవహరేచ్యుత కృష్ణవిష్ణో
శ్రీకేశవత్రిభువనేశ ముకుంద రామ
నారాయణేతిసతతం స్మరణంప్రయామి.

శ్రీవేంకటేశ్వర విభోశరణాగతస్య
చిత్తేమమాస్తుసతతం తవపాదభక్తిః
సంసారసాగరవి తారణమిచ్ఛతాం
నౌర్మోహాంధకార వినివారణసూర్యరశ్మిః

శ్రీవేంకటేశ్వర భవచ్చరణారవింద
ధ్యానామృతాంబునివి గాహననిర్మలాత్మా
బ్రహ్మాదిభిర్యదికృపా రహితైరగమ్యం
గచ్ఛామితేపదమ నన్యగతః కృపాయాః.

శ్రీవేంకటేశ్వర విభోప్రణమామిమూర్ధ్నా
పంచాయుధాన్య హమనన్యమనాస్తవార్యా
శ్రీనందకప్రవర శార్ఙ్గపదాబ్జచక్రాణ్యా
క్షానకాండపటుదైత్య నిబర్హణాని.

శ్రీవేంకటేశ్వరవిభుం శిరసానమామి
ధ్యాయామ్యనన్య మనసావచసావదామి
చిత్రాద్రివాసమురసా శ్రియమాదధానం
హస్తద్వయేనకుసుమైరపిపూజయామి.

శ్రీవేంకటేశ్వర విభోతవవత్సలత్వాత్
జ్ఞానాదిదివ్యగుణ షట్కవిరాజితత్వాత్
కామాదిదోషరిపు షట్కపరాజితంమాం
త్వంపాహివీక్ష్య కృపయారిచ యంనిరస్య.

శ్రీవేంటేశ్వరమమ ప్రబలారిపూర్వౌ
దేహాభిమానజనితౌ జగతిప్రసిద్ధౌ
జ్ఞానాసినాతిని శితేననిశాతనీయా
వైరాగ్యఖేటము పగృహ్యకదానుభింద్యాం.

శ్రీవేంకటేశ్వర విఘుంతుద చైద్యనక్ర
దైత్యాదిదుష్టరిపు కంధరకర్తనాయ
పాణౌబిభర్షి నిశితాశ్రీసుదర్శనం
యత్తస్మైన్నమోస్తు సతతంచతమోపహాయ.

శ్రీవేంకటేశ్వర విభోనిఖిలాబ్జజాండ
జన్మస్థితిప్రలయ కారణమప్రమేయం
వేదారటంత్యకృత కాస్కృతమోభవంతం
నారాయణంపరమ పూరుషమాహురార్యాః.

శ్రీవేంకటేశ్వర భవాన్పురుషాత్పరస్మాద్వ్యూ
హైరవాతరద జాండకటాహమధ్యే
సంకర్షణాది భిరచింత్యగుణైశ్చతుర్భిః
బ్రహ్మాది దేవసనకాది మునీంద్రసేవ్యైః

శ్రీవేంకటేశ్వర భవ ద్విభవావతారా
శ్రీరామకృష్ణనరసింహ వరాహముఖ్యాః
పర్యాప్నువంత్య మరసాధుజనావనాయ
దుష్టక్షితీశజనదైత్యాది బర్హణాయ.
శ్రీవేంకటేశ్వర విభో ఖిలదేహ
దేకక్షీరేషు సర్పిరివ వహ్నిరివేంధనేషు
దేహేషు తిష్ఠసి భవానఖిలాంతరాత్మ
శాస్తా చ భూతనివహస్య చరాచరస్య.
శ్రీవేంకటేశ్వర హరే శ్రితవత్సలత్వాల్లోకే
స్మదాద్యఖిల దీనజనావనాయ
గ్రామాగ్రహార పురవేశ్మనదీవనాద్రి
ష్వర్చాత్మనాసిజని మాన్తుసులభోజనానాం.
శ్రీవేంకటేశ్వర జనానపి పాతుకామస్త్వ
చార్చాత్మనావతరణం కృతవాన్ప్రభో త్వం
క్షేత్రేషు రంగ వృషశైల గజాద్రి
భద్రసింహాచల ప్రముఖదివ్యనికేతనేషు.
శ్రీవేంకటేశ్వర జలాంశుకధూపదీపనైవేద్య
పుష్పముఖవాస ఫలార్పణాద్యైః
ప్రీతః సుచేలమునయేపి యథాసి పూర్వం
దాతాభవాద్య నిజభక్తజనాయ లక్ష్మ్యాః.
శ్రీవేంకటేశ్వర విభో భవదీయపద్మ
సమ్మార్జనాంబు పరిషేచన లేపనాద్యైః
స్తోత్రాభివందన పరిక్రమణ ప్రమోద
నృత్యాదికర్మ ఘటయించనరక్షకోసి.

ఇందిరాహృదయ మందిరాద్యతే కందబంధుర శుభాంగసుందర
 నందనందన ముకుందవందనం వచ్మి వేంకటపతేనేచందనః
కుండలీంద్రశయనస్వవాహినీ
 మండలేంద్రకృతదైత్యదండనః
 అండజేంద్రనగమందిరావమా
 మండజేంద్రతురగాభిమండితః.
పుండరీకజ భవేంద్ర వందితః
 ఖండితామరవిరోధి కంధరః
 పండితేంద్ర నుత సుందరాంఘ్రికః
 కుండలీశ గిరిమందిరావమాం.
ఇంద్రాది బృందారక వందితాంఘ్రిం
 చంద్రాననం చందనచర్చితాంగం
 గోబృంద బృందావన సంచరంతం
 గోవిందమీడే భుజగాచలేంద్రం.
దానవేంద్ర కులపర్వతాశని
 ర్వానరేంద్ర కృత మిత్రతారకః
 కోసలేంద్రకుల వార్ధిచంద్రమాః
 పన్నగేంద్రగిరినాయకావమాం.
మూకోవగత్యనిశమేవ నిరీక్షతేంధః
 పంగుర్గతిం ప్రలభతే బధిరశ్శృణోతి
 దీనోప్యతీవ ధనవాన్భవతః ప్రసాదా
 న్నైతత్త్రపాభవతి వేంకటశైలనాథ.
శ్రీమద్వేంకటనాథ తే యదికృపాదీనోథనాఢ్యోభవే
 న్మోచేత ద్విపకీతవానితిబుధాః ప్రాహుస్స్వశిష్టాదయః

రక్షాంయస్య కరోమి నాస్య కృపయామిత్రం హా స్వామిత్రియ
త్రథ్యం తద్వచనం హరేః ప్రియతరం నాన్యస్య మిత్రం తవ.
సనకాదియోగివర్యై రనవరతా సేవ్యమానపదపద్మః
చిత్రాద్రివేంకటేశ క్షిప్రం మేప్రదిశ పాదభక్తింతే.
మిత్రాబ్జనేత్ర సుభగ సుత్రామా ద్యమరవిహారచారిత్రః
చిత్రాద్రివేంకటేశ స్మృతాశ్రిత దేవతారిరవ తానాస్త్రం.
దాసోహం తే వృషగిరిపతే పాలనీయప్రియత్వా
త్స్వామీనూనం త్వమసిసతతం రక్షకో మేస్వమస్మి
నాన్యోపాయ స్త్వదఖిల జగద్రక్షకాఘ్రీవిహాసా
త్త్రాస్మత్రాతా భవభవభయాన్సర్వదా మేదయాళో.
స్థితమతనుతమోహం తల్లోకమాసీద్ధృతం
ధైర్యా వృషగిరితటకోడ్య దాద్రిజహంస భిమోగాత్
గురుక విబుధమిత్రై భార్గవ సారిద్వజేశై
రనవరతసుసేవ్యం విష్ణుపాదంస్మరామి.
కలిదోషహారం కరుణాజలధిం
కమనీయవపుః కలితంపరమం
కమలాలయవక్షసమాదిగురుం
కలయేసతతం వృషశైలపతిం.
పాదంతే కమలోద్భవస్తుపయసా సంక్షాళ్యపూజాంహరే
తత్ప్రక్షాళనతోయమేవ శిరసా ధృత్వాస్తుతిం చేశ్వరః
అగ్నీంద్రాదిసురప్రజస్స్వ మకుటైస్నత్వానుతించాకరో
త్తస్మైత్ర వేంకటనాయక త్రికరణైః కుర్యాం నమస్తేసదా.
శారదసన్నుత దివ్యగుణాకర
క్షీరపయోనిధి మథ్యనికేతన

నీరదసన్నిభగాత్ర మనోహర
మానవమాధవ వేంకటనాయక.

పురుషార్థాంశ్చతురోపిమోక్షసహితాన్ ధర్మార్థకామాన్ విశన్
యస్మిన్ యస్య మనోరథో యదిభవేత్ తం తస్య ధర్మాదికం
దాసాన్నస్త్వ చిత్రవాడనిలయ శ్రీవేంకటాద్రీశ్వర
శ్రీభూమండలదివ్యపార్శ్వయుగళః పాహిప్రసాదార్థినః.

శ్రీమద్వేంకటనాయక ద్రుపదజా ప్రహ్లాద వేదండరా
ట్కాళింగాహి విభీషణామరగణాహల్యాంబరీషాదయః
గోపీగోకులగోపబృంద హరికాటర్జునేంద్రాదయ
శ్చైతే తే శరణాగతార్తిహరణే సంత్యేవ మే సాక్షిణః.

శ్రీమద్వేంకటనాయక క్షితిపతే రక్షీణలక్ష్మీవతః
క్షోణీం కాంక్షయ చిత్రవాడనగరే తస్యైసుపుత్రీందిశ
క్షోణీరక్షణదక్షమక్షయ కృపావీక్షాసుసంరక్షిత
క్షోణీనిర్జరదక్షమక్షయ సుఖాపేక్షావతామిష్టదం.

ఇందిరాహృదయారవిందమందిరకందసుందరశుభాంగమండితం
నందనందనముకుందవందనం కుర్మితే వేంకటపతేఽఖిలచందన.

అండజేంద్రనగమందిరావమా
మండజేంద్రతురగాభిమండితః
కుండలేంద్రశయన స్వవాహినీ
మండలేంద్రకృత దైత్యదండనః.

ఇందిరాశిఖరి మందిరావమాం
పండితేంద్రనుత సుందరాంఘ్రికః
పుండరీకజ భవేంద్రవందితః
ఖండితామరవిరోధికంధరః.

కమలాసనవినుతామలగుణవైభవచరితం
కమలాకర విలసత్పదకమలానతవిబుధం
అచలారుణ కమలాకృతి కరపరిచితచరణం,
భజమానస భుజగాధిప గిరినాయకమధునా.

పన్నగేంద్రగిరి మస్తకాలయో
దానవేంద్రకుల పర్వతాశనిః
కోసలేంద్రకులవార్ధిచంద్రమా
రాఘవేంద్ర పరిపాలయాద్యమాం.

తరుణారుణ కిరణారుణ కరపంకజయుగళం
వరుణాలయ తరుణీమణి జనతాకరచరణం
కరుణాకర మరుణాధర మళికుంతలమనిశం
ఫణిరాడ్గిరి శిఖరాలయ మనఘం పరమీళే.

శారదాంబుజవిభాసురాననా శారదా వదనసేవిశారదా
శారదేందుధవళామమానసే సర్వదావతు సర్వదాదరాత్.

శ్రీవేంకటేశ్వర కృపాభవతాప్రతిజ్ఞా
మామేకమేవశరణం వ్రజసర్వధర్మాన్
త్యక్త్వాధసర్వదురితాత్పరిమోచయిత్వా
చిత్తాద్రివాస భగవన్ భవసత్యసంధః.

శ్రీవేంకటేశ్వరవిభో కృపణాయమహ్యం
దాతుంత్వమర్హసిధియం గుణకీర్తనే తే
చిత్తాద్రివాస శరణాగతవత్సలత్వా
త్త్వత్పాదపద్మమనిశం శరణాగతోస్మి.

శ్రీవేంకటేశ్వరసుదర్శనపాంచజన్యౌ
శంఖాయుధాన్యహమనన్యమనాస్స్మరామి.

కౌమోదకీ ప్రవరనందక దివ్యశార్ఙ్గాణ్య
జ్ఞానకాండసత్కుదైత్య నిబర్హణాని.
శ్రీవేంకటేశ్వరవిభుం ప్రవదంతిధీరా
నీలాద్రివేంకట మహాద్రిపతిం ప్రసిద్ధం
ద్వావత్రితౌపతిత పావనదీనబంధూ
త్వామిత్యయంత్య శరణాగతరక్షకాఖ్యః
శ్రీవేంకటేశ్వర విభోభవతోత్రిలోకే
దీనార్తజంతు శరపాలనతత్పరత్వాత్
నీలాద్రివేంకట మహీపతినామధేయం
త్వామేవతత్త్రివిధ రూపమహంవదామి.
శ్రీవేంకటేశ్వరవిభోన గజావళించ
నస్యందనాంశ్చభటాన్ నతువాజిరాజిం
యాచేప్రసాద మవనింభవతః క్షమాంత్వాం
చిత్రాద్రివాసభగవన్ త్రివిధాత్మకోహం.
అరికేతనకులిశాంకుశ జలజాంబుజకలితం
కలికల్మషవినివారణ పటువాహీనిజకరం
జనకాధిపభుజమానస తనయాకరకమలాంబుజలలితం
కరవాణిసుచరణం తవశరణం మమసుగుణం.
కరుణాకరవినతాసుత తురగాటనచతురం
చతురాననసుతవైభవ ఫణిరాడ్గిరినిలయం
రజసాపరతరుసంస్కృత దృపదద్భుతచరితం
కరవాణిచచరణం తవశరణం మమసుగుణం.
విధినిర్మితభువనత్రయ పదవిక్రమకలితం
ఖరదూషణశుకసారణ తరుఖండనపరశుం

దశకంధరకదళీ తరువనభంజనపవనం
ఘననాగ్రమవినుతం తవచరణం మమశరణం.
చరణద్వయాగమనం కురుహరిమందిరమభితః
కమలాపతిచరణం కరయుగళార్చ్యయపతితం
నయనద్వయమభిగవను క్షిమవలోకయసుభగం
భజయానసభుజగానిప గిరిరాట్పదకమలం.
రసనేపిబనామామాధవసుకథామృతమధునా
శిరవణోభవహారిణామృత చరితంబహుళ్ళాయుతం
నతియాచనమధుసూదన పదయోశ్శిరసాభయో
భజజనమానసఫశిరాద్రిశిఖరాలయచరణం.
చరితంమమకనితం తవపదితంనమువితతం
దురితంహరముదితం కురుహూతయాచనతతం
వరవేంకటగిరినాయక సురనామవశరణా
గతమన్యాకలయా మలమనిశంసురవినుతం.
పాపయోనంతతిలకా భిధవృత్త జాతం
వృత్తాన్యనేక విధలక్షణలక్షితాని
సంతీహ వేంకట మహీధరపతిప్రభావే
శబ్దార్థలక్షణవిదాం శంకేస్తితోషః.
చిత్రాద్రిగాత్రిమవాసీఘనరుచి రతనుఃపార్శ్వయోర్వస్యదాభ
శ్రీభూదేవీసమేతస్సరణి శశిలసచ్ఛంఖచక్రోర్ధ్వపాణిః
భక్తేభ్యోవేంకటేశోవిలసతి చరణపద్మసుస్తోయస్తితాభ్యాం
హస్తాభ్యామాశ్రితేభ్యః పరిపితవిరజా గాధముక్తిప్రవేశః.
పుర్షార్థానాంచతుర్ణోపి మోక్షసహితాన్ధర్మార్థకామాన్దిశన్
యస్మిన్యస్యమహోరథా యదిభవేత స్తస్యాధర్మార్థనికం

దాసాన్న స్త్వవచిత్రవాద నిలయశ్రీవేంకటాద్రీశ్వర
శ్రీభూదేవ్యనపాయిపార్శ్వయుగళః పాహిప్రపాదార్చనః
చిత్రంతేమహిమాకుచేలమునయే దాతాస్వయంశ్రీప్రియో
భిక్షిత్వాహరవైరిణం మఘువతే త్రైలోక్యరాజ్యశ్రియః
క్షేత్రంయద్యపివేంకటాచల పతేఽత్రైవాసస్యతే
నాదత్వంభువినోపతిష్ఠతయితి న్యాయః కథంస్యాంమృష.
బ్రహ్మాండోదరసంస్థితాఖిల జనత్రాణాయ రంగస్థలే
సౌలభ్యాదిగుణాన్వితః ఫణిపతేర్భోగే శయానస్థితః
త్వన్నాభీకమలోద్భవ ద్రుహిణ సంజాతవేదస్తుత
శ్రీభూదేవికరార్పితాత్మ చరణశ్రీరంగరాణ్మామవ.
విశ్వస్యావనకర్మశేషఖననా సంప్రార్థితేన త్వతాం
వంశేచానకదుందుభేర్జనిమగాః కృష్ణాత్మనాయః పురా
ధాతుస్త్వత్సితసత్త్వచింతనఃశ్రీ సంజాతవైఖానసశ్రీ
తారాధనరాశితశ్చపతతం శేషాద్రిరాణ్మామవ
వేదాంగప్రవిరాజమానగరుడా గూఢోంజనాగాంగితో
వేదండార్తినివారణాయ మకరంఛిత్వా ప్రనాయస్స్వయం
వేందండాచలమస్తకం వరదరాజాఖ్యాతనామ్నాస్థిత
స్సత్వాంవేంకటనాయక ప్రిజనత్రాతాభవాద్యప్రభో.
సీతాంత్వన్మణిమధ్యభాగవిగసన్మూత్రాత్యఘు శ్శ్యవాలః
కోదండేపసుఖండితామర రిపుస్సాంక్షితాఖండలః
రక్షో నరరాజయోర వాసేసంరక్షితౌచ త్వయా
శ్రీమద్వేంకటనాయక త్వ మధునాభద్రాద్రిరాణ్మామవ.
య స్త్వం శ్రీబలభద్రరామసహితః స్వద్దర్శనాయాగతాన్ పాన్
స్వాన్ పతితానపిత్రిజగతాం నాథస్సుభద్రాప్రియ.

తస్మై తే శ్రీపురుషోత్తమేస్థితిమగాః పాతుం ప్రసాదాన్ముదా
స్సత్వం వేంకటనాయకాద్య కృపణాం నీలాద్రిరాణ్మామవ.
సత్త్రరామిమనసా శ్రియా సకలలోకమాతా స్థలం
సదామివచసా భువా హ్యఖిలలోకధాత్ర్యా శ్రితం
నమామిశిరసాగురుం త్రిజగతాం సుసంతోషకం
సదాపరిచరామ్యహం వృషగిరీశమిష్టప్రదం
కలయే సతతం వృషశైలపతిం
కలిదోషహరం కరుణాజలధిం
కమనీయవపుః కలితంపరమం
కమలాలయ వక్షసమాదిసురం.
కమలాయతాక్ష నమలాత్మవైభవం
విమలాంబుజాస్య మతులాభిరామురం
పరసానమామి శిరసాచ వేంకటం
మనసా భజామి వచసా స్తవామ్యహం.
మూకోవదత్యనిశమే వసీక్షతేంధోః
పంగుర్గతింప్రలభతే బధిరశ్శృణోతి
దీనోప్యతీవధన వాన్భవతః
ప్రసాదాన్నైతత్ప్రమృషా భవతి వేంకటశైలనాథ.
సప్తప్రాకారభూ వనిధరవర శేషాద్రికూటాధిరూఢ
శ్రీదేవీమంగళాభూరమణి మపిలసన్నీలమేఘోజ్జ్వలాంగః
శ్రీమత్స్వలాద్రిరాయప్రభువర నగరీప్రాంతదేశే విరాజ
చ్చిత్రాడగ్రామనాసీమముభవతుము శ్రీవేంకటేశోముకుందః.
బ్రహ్మేశానసురేశముఖ్యవిబుధైః రాత్రిన్ద్యసుమనోవ్యావి
శాంబల్యాఖండలపూర్వదేవనివహైః రాత్రిన్దివస్యమానస్యాపిసదా

హంచిత్రాడనివాస వేంకట పతేసిలాద్రిరాయప్రభోర్దేశే
పుణ్యాజనై రమచర్య చరిత్రైరాత్మనైర్హ్యమాన్యః కథం.
శాఖాయస్యతు తైత్తిరీయవిదితా సూత్రంచ వైఖానసం
గోత్రంగౌతమమాస హవిషాంయోగాశ్శ్రుతిర్యాజుషీ
కాలోయంనిగమాగమప్రవచనై ర్విద్యార్థినాం యాపిత
స్తస్యాచార్యస్తుపితాపితామహనిభ శ్శ్రీపద్మనాభాహ్వయః
శ్రీమద్గౌతమగోత్రజస్యవిదుషోసం తార్క్యనామ్నో గురో
స్తస్యాహంనరశింహనామ విదితశ్శిష్యస్తృతీయోనుజః
శ్రీమద్వేంకటనాయకాస్పదమిదంహృద్యంసతాంశృణ్వతాం
పద్యానాంశతకంచకార విదుషాంవిద్యానవద్యాత్మనాం.
శ్రీభూదేవీసమేతాయ భక్తాభీష్టప్రదాయినే
చిత్రాడాఖ్యపురీశాయ వేంకటేశాయ

మంగళం శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీరస్తు

శుభమస్తు. అవిఘ్నమస్తు

# శ్రీ మదనగోపాలశతకము.

శ్రీకృష్ణ కేశవ చిన్మయానందము
కుందగోవింద వైకుంఠవాసుదేవ
నారాయణదేవదేవ యనంత
నరసింహవామన గరుడగమన
క్షీరాబ్ధిశయన లక్ష్మీనాథ పుండరీకాక్ష, హృషీకేశ యాత్మ
రూప, మధుసూదన త్రివిక్రమజనార్దన పురాణపురుష
కౌస్తుభమణి భూషితాంగ
శంఖచక్రగదాఖడ్గ సహితహస్త
పాహిమాం దేవయని మిమ్ము బ్రస్తుతింతు
భూరిమయవాస కోలంకపురనివాస
మదనగోపాల రాధికా హృదయలోల.

సీ. గుణతరగౌతమ గోత్రపవిత్రుండ వర్ధితవంకాయలపాటి
కులుఁడ, వెంకయమంత్రి సాధ్వీమణి కామమాంబాగర్భ
వార్ధిజైవాతృకుండ, గుండు వెంకటరామ కోవిదగురుదత్త

శుద్ధపంచాక్షరీసిద్ధి యుతుఁడ, సకలలక్షణలక్ష్య సాహితీని
పుణుండ శైవవైష్ణవసదాచార రతుఁడ
వెంకటాఖ్యుఁడ నే జగద్విదితముగను
శతక మొనగూర్చి త్వత్సమర్పితముగాఁగ ॥భూ.

సీ. దండంబు దోర్దండ మండితకోదండ దండంబు భూరిప్రతాప
చండ, దండంబుపాలితాఖండ సుత్యవేదండ దండంబుముని
వరదానశౌండ, దండంబుదండితా గతనిశాచరకాండ దం
డంబు వైరిరౌద్రప్రకాండ, దండంబు భక్తసంత్రాణ మ
హోద్దండ దండంబు బ్రహ్మాండధరపిచండ
దండమో పాపతిమిగ మార్తాండనీకు
యనుచు మ్రొక్కెదనను బ్రోవుమఁద్యవేగ ॥భూ.

సీ. శరణుజగత్కర్త శరణుజగద్భర్త శరణుజగద్ధర్త శరణు
శరణు, శరణుతాండవలీల శరణుపాండవపాల శరణుపండిత
ఖేల శరణుశరణు, శరణుశంకరపక్ష శరణుకింకరరక్ష శరణు
పంకరుహాక్ష శరణుశరణు, శరణుదయాసార శరణుజయా
ధార శరణునయాగార శరణుశరణు
శరణువారణ వారణశరణుశరణు
శరణుకారణ కారణశరణుశరణు ॥భూ.

సీ. వీరాయ గోపికాజారాయ రుక్మిణీదారాయ భవభయోత్తా
రణాయ, శూరాయ మునిజనాధారాయ కరుణాప్రచా
రాయ సత్యప్రచారణాయ, ధీరాయ వార్ధిగంభీరాయసద్గు
ణవారాయ దురితనివారణాయ, స్ఫారాయ ధృతజగద్భా
రాయ నవసుకుమారాయ కృతశత్రు మారణాయ
తేనమో యంచు వినుతింతుధీరమతులు

సిద్ధసామ్రాజ్య లక్ష్మిచేఁ జెలఁగుచుండు ॥భూ॥

సీ. ముసిడితుప్పలకు గొప్పలుద్రవ్వనేటికి వట్టిమ్రానికి యొరల్
గట్టనేల, గాడ్దెగోతులకు నొల్లె కొట్టు కాయంబేల మానక
మ్మకు పైటమాటదేల, అంధురాలికి నిల్వుటద్ద మేటికి నపుం
సకునకొయ్యారంపుచూనయేల, దొంగముండకు పతివ్రతో
ద్యోగనిష్ఠలవేల జారకాంతకు సదాచారమేల
క్షుద్రగుణునకు సజ్జనగోష్ఠియేల
మోటకొయ్యకు మృదువైనమాటలేల ॥భూ॥

సీ. దురితాత్మునకు దేవ గురుపూజనంబేల కర్ణహీనులకు చౌక
ట్లులవేల, జ్వరరోగకృశునకు హరిచందనంబేల పరమలో
భికి దానపటిమయేల, కర్మబాహ్యునకు గంగాస్నానమేటికి
కామాంధునకు తపఃశాంతియేల, తిండిపోతుకు నిత్య దేవ
తార్చనలేల వెఱ్ఱివానికి సద్వివేకమేల
మూర్ఖజనునకు సతతప్రమోదకరణ
సాధుసజ్జనగోష్ఠి ప్రసంగమేల ॥భూ॥

సీ. దళితాత్మునకు గంధ కుసుమాగరులవేల గూదలంజకు జపీ
కోకలేల, మొండికట్టెకు ధర్మములుదెల్పఁగానేల సొట్టవా
నికి నాట్యశోభలేల, అంధురాలికి నయనాంతసంజ్ఞల
బోసిదానికిని తాంబూలమేల, పలుగుదండకు పతి
మార్గంబేల చెడాగుముండకు నీతిజెప్పనేల
మూర్ఖజనునకు బహుతరామోదకారి
సరసకవితావిచిత్రవైఖరులవేల ॥భూ॥

సీ. గుడిగూల్చి యిటుకలకొట్టుగట్టినవాఁడు
విఘ్నేశ్వరుడునె, తిన్న యింటికిఘాతపన్నఁజూఁ

న్యాపకృతికి భీతాత్ముఁడగునె, చెలులచుట్టంబుల చెఱిపిన
పాపాత్ముఁడొరుల మాపగిచింతనొందఁగలఁడె, తనవారల
కంగీడు దలఁచిననిర్దయుండి తరబాధకు సంశయించఁగలఁడె
తల్లిదండ్రులహింసించు దారుణుండు
దుఃఖపడగలఁడే గురుద్రోహమునకు ॥భూ॥

సీ. తల్లిచెవుల్ దెంచ దలఁచినమూర్ఖుండు బినతల్లిచెవి దెంచ
భీతిపడునె, తండ్రినిపస్తుంచితా దిన్నదుర్మతి యాఁకొన్నయ
తిథుల కన్నమిడునె, తమ్ములపాలి విత్తమ్ము మ్రింగుఖలుం
డు పరధనంబుల కాసపడకయున్నె, తనయులపట్ల మాత్స
ర్యము మాను దురాత్ముఁడన్య వైరముదోషమని తలఁచునె
నమ్మువారిని జెఱుచు దుర్ణయపరుండు
యితరులను బాగుజేయ నూహించగలఁడె ॥భూ॥

సీ. పైతృకంబున రాత్రి భక్షించు చపలుండు యుపవాసములు
నిష్ఠనుండగలఁడె, యిలు వెడలఁగ తానలయు మాలుగుఁజోతు
తీర్థయాత్రాసక్తిఁ దిరుగఁగలఁడె, గ్రహణకాలమున ముగ్గని
మందుడనిశంబు వేడ్క పాత్రసన్న్యాస విధికిజనునె, బావకి
కొకన్న్యయంపాక మివ్వనిలోభి నిత్యాన్నతంత్రంబు నిలుపఁ
తనదు పెండ్లాము సదిమి దీర్పనివాడుండు (గలఁడె
దివిరిమరదంద్రుఁ గోడండ్రుఁ దీర్పగల్గఁడె ॥భూ॥

కెడుబిచ్చంబు పెట్టజాలనిదాత యిష్టార్థసంసిద్ధికై వ్వ
చేనిగట్టుదాటలేని గుజ్జముల్వై రిగిరి దుర్గములకు లం
డె, యూరఁబంతిభీతి నొందిపారిన బంటు దాడి
కేటాడఁగలఁడె, కొలుచునారికిజీతములు నొసం
యర్థులబిలిచి వెయ్యారులిడునె

బట్టుబాగడనినొక పూటబత్తెమిడని
యతినికృష్టుఁడుసత్కృతులంగఁగలఁడె ॥భూ॥
సీ. అప్పిచ్చియిమ్మనియడుగునాతఁడధర్ముఁ డెగదొబ్బు నాతఁడు
తగవుపెద్ద, అడ్డుండి తప్పించు మనుజుఁడుకఠినుండు తం
టాలుబెట్టెనాతండుసాధు, వెరువిచ్చియడిగిన నరుఁడుదు
రాత్ముఁడు నమ్మినతిన్న వాఁడార్యవరుఁడు, దాచయిచ్చిన
సొమ్ము దలఁచువాఁడవివేకి లేదుపొమ్మనువాఁడు వేదవేత్త
యనుచుతీర్పులు చేసినయట్టిమూఢు
లంతకన్నను గుణవంతులవనిలోన ॥భూ॥
సీ. తనదుదారిద్ర్యమునకు నేడ్వఁగనేల యితరసంపద తాస
హించలేక, తనయాలు రంకుబోయినఁ గృశింపఁగనేల తా
నన్యసతి పొందుమానలేక, తనదుశత్రులసాధ్యులని చింత
పడనేల యొరులమాపంగఁ దానుడుగలేక, తనపుత్రులవ
గుణులని మొత్తుకోనేల యొకరిబిడ్డలనీతి కోర్వలేక
యెఱుగనేరని మూఢులకేమిజెప్ప
దీనికిఫలంబు మీఁదనుగానవచ్చు ॥భూ॥
సీ. తనతాతనిరతాన్నదాతయంచననేలమునలామెయూళ్ళంట
ముష్టిమెత్త, తనతండ్రిగారు సద్వ్రత నిష్ఠుఁడననేల తల్లి
బల్ జారవర్తనలుసేయ, తనదుభార్యను వరగుణవతియన
కూతురుకలవంపు రీతిగనువ, తనవారలంత సద్ధర్మ
ననేల చెల్లెలుచౌర్యముల్ సేయుచున్న
తానుతీర్పరినని యభిమానమేల
కొడుకుయొకమూలఁ దెరవాట్లుగొ॥
సీ. అప్పుబుచ్చుకొనిలేదను మొండికొయ్యకు

భావమగునె, గురుజనద్రవ్యాపహరణశీలున కన్యధనము
హరింప సంతాపమగునె, తల్లిదండ్రులను బాధల నొంచు క్రూర
చిత్తునకు బాంధవపీడ దోషమగునె, పాలించుప్రభువు కపా
యమెంచు దురాత్మునకు మిత్రఘాతయన్యాయమగునె
తనయుపత్నిని రమియించు దారుణునకు
పరసతీసంగమాసక్తి పాపమగునె ॥భూ.

సీ. పుత్రిక కేనల్లుఁ బూనఁ బెట్టనిమామగా రల్లునకు రత్నహార
మిడునె, పెనిమిటి కేకూడుఁ బెట్టనియిల్లాలు ప్రేమబంధులకు
విందుసేయఁగలదె, తనతల్లిపట్ల నెనరెప్పనమూర్ఖుఁ డింతల్లి సూ
జ్ఞాతితి మన్నగలఁడె, తమ్ములకే కీడు తలఁచెడి పాపాత్ముఁ
డొకరి బాగుకు చింత యుంచగలఁడె
యిట్టిదుర్మార్గవర్తుల కెవరు చెప్పఁ
గలరు యమరాజు గొకఁడు దక్కంగ జగతి ॥భూ.

సీ. తల్లిని వేరుంచి తమ్ములవిడఁదోలి అక్కచెల్లెళ్ల సొమ్ము లపహ
రించి, బంధువులను తృణప్రాయంబుగా నెంచి యొరులమా
టఁగ మదినూహఁజేసి, తనకన్నఁదెలిసిన జనుఁడెవ్వఁడని గర్వ
మ్మించుకంతయు ధర్మమొల్లఁగకుండి, లోపలబహుదు
రాలోచనంబులు జేసి పైకినీతులు పెక్కుబలుకుచుండి
బుధులకొకకీడు సేయంగఁ బూనఁ జూచు
నిట్టిపురుషాధముని జన్మమెందుకొఱకు ॥భూ.

జనద్రవ్యాపహరణమ్మొకటి అన్యసతీసంగమాపి
రి, పితృమాతృసద్భక్తి విముఖమ్మొకటి సూక్షి
త్యాగమొకటి, నఘుసజ్జనబంధు జనదూష్యమొ
మినిందాపర భావమొకటి, వివిధపండితవర్గ

విద్వేషమొక్కటి మిత్రఘాతృత్వ ప్రమేయమొకటి
యిన్నియునుగల్గి వర్తింపుచున్నమోట
కోయ్యలకోకళ్లు తీర్పులు చెయ్యఁగలరె ॥భూ.

సీ. తనవారితలవంపు పనులు జేయసహించు పరులు జేసినతప్పు
పట్టఁజూచు, తనయింటిలోకాని పనికమ్మ్రఁగోజూచు పొరి
గింటిపని రవ్వపరుపఁదలఁచు, తనపుత్రిజారవర్తన మాటు
పడఁజేయు పరులబిడ్డలరంకు బయలఁబెట్టు, తనకుఁజెల్లెలి
దొంగతనములోననడంచు లాఁతివారైన హేళనమొనర్చు
యిట్టిదుర్మార్గులకు యమపట్టణమున
దీనికిఫలంబు తథ్యమైగానవచ్చు ॥భూ.

సీ. వ్యాఘ్రింబు లేళ్లజంపక మళ్లిపోవునె, పిల్లిమానునెకోడిపిల్లఁ
బట్ట, తోఁడేలు మేఁకలదునుమాడకుండునె, పెనుఁబాము గప్ప
లదినకయున్నె, కొంగచాపలను గళుక్కనమింగకుండునె,
డేఁగ గువ్వలను పీడింపకున్నె, దుంతగుబ్బములను దొడరికొట్ట
కయున్నె కాకిగోరలఁదన్ని కరువకున్నె
ఖలుఁడు సజ్జనులకుఁ గీడుదలఁపకున్నె
కూడదనియెందఱన్న నీక్షోణియందు ॥భూ.

సీ. బాలుడంచును పోట్లపసరంబు పసులునె గుడ్డివాఁడని కాట్ల
కుక్కజనునె, చూలింతరాలని తేలుమన్నించునె ముసలిగో
వని కాకిమొఱ్ఱక్కలిడునె, ఫలవృక్షమని గదల్పక పోవునే
గాడ్పు భూసురుండని పులిప్రాణలిడునె, పలుకుచిల్కని పిల్లి
దలఁచి యూరకయున్నె యీనుచేసని మళ్లియెద్దు జనునె
పరిజలబాధించు దుష్టవర్తనుఁడొకండు
సుజనునకుఁగీడు సేయంగఁజూడకున్నె భూ.

సీ. కంటిలోపల పెద్దకాయ గాచినలాగు కడుపులోపలబల్లి
బొడిచినట్లు, నరములపై గొప్పకురుపు బుట్టినమాడ్కి
పెడతలనొకకంతి పెరిగినట్లు, కాలిలోపలకొఱ్ఱు గట్టిగా
దిగినట్లు పొట్టలోపలశూల బొడిచినట్లు, మూత్రరంధ్ర
ములోన ముల్లునాటినయట్లు గూబలోపలపుర్వుగొలికినట్లు
చెడుగుకొడుకొక్కరుఁడు బుట్టిచెడ్డహాని
వానితలిదండ్రులకుసేయువసుధయందు భూ.

సీ. పరిబలశత్రువుల శప్పముదెంచఁ బోలేదు బీదలఁజంపంగ
పెద్దమొకము, యెదిరించువారి నదేరాయనఁగలేదు బుధు
లమార్గాన పెద్దపోట్లగిత్త, తన్నవచ్చినవారి దరిఁజేరఁ
గాలేదు సాధులపైకి విస్తారబలుఁడు, తనయిల్లుపున్నకో
దలఁచువారికిమొక్కు పరులమాపఁగ బహూపాయవేత్త
హరిహరీయిట్టి పాపాత్ములవనిలోన
మన్నుచున్నారు యేమనివిన్నవింతు భూ.

సీ. వీరుపెద్దలటంచు వీరుబంధువులంచు వీరుసజ్జనులంచు వీరు
గురువు, లంచునువీరు ధరామరోత్తములంచు వీరుయోగ్య
లటంచు వీరుసుకవు, లంచునువీరులాచార్యు లంచునువీరు
విద్వాంసులంచును వీరుసద్విచారులంచు, వీరుపరమాప్తు
లటంచు వీరుపూజార్హ పరిచారులంచు
యించుకంతయు మదిలోఁదలంచఁబోదు
దుండగంబునపలుగాకి మొండికొయ్య భూ.

సీ. పులినిజంపగ నక్కపోతుగాసినలాగు జలధియీదఁగఁగుక్క
జముకుపగిది, గరుఁడుని గరువనీర్కట్టి పొంచినమాడ్కి
కొండకోరియఁగ గొఱ్ఱెతమకించి, దంతిలోఁ బెనగంగఁదుం

తగో యువమూర్ఖ వృషభ మడ్డగఁ బిల్లి మొగిరినట్లు, కాలసర్ప
ము మిఱింగఁ గప్ప చూచినరీతి దీపమార్పఁగ యీఁగ దిరుగుభాతి
ధరణి నధమాధముం డొక్క నరుఁడు గ్రిక్కి
గొప్పవారలతో నెదురొడ్డఁ దలఁచు భూ.

సీ. ధర్మంబు వీసమంతయుఁ దల్పఁగా నాస్తి దానమన్న దికలులోన
నున్న, అర్థిపాలనము గవంతేఁ గానఁగ వట్టి సత్యవాక్యంబు లేశం
బు లేమి కారుణ్యభావంబు గోరంతయును గల్గు శమదమాసక్తి
కొంచెము వలశక్క, స్నానసంధ్యాద్యనుష్ఠానకర్మంబిల్లు శై
వవైష్ణవభక్తి తోఁజెవబుబ్బు
యిట్టి మూఢులఁ బుట్టించినట్టి బ్రహ్మ
నణఁగవలెగాక పిండిఁ దిట్టుఁ బనేమి భూ.

సీ. అన్యాయపక్కృతి వాని కాధారభూతంబు దుర్బుద్ధి వానికిఁ దోఁ
డుసేడ, దారుణత్వము వాని తలపైకిరీటంబు పరదూషణము
వానిపంటచేను, అన్యాయవృత్తిఁ బీఁడ భ్యసించిన విద్య బం
ధువైరము వానిపట్టుకొమ్మ, పాపిష్ఠి హింసాకర్మ వాని నిత్య
జపంబు పాపశీలము వాని పాలిసొమ్ము
యమునిలోకులు తన్నెఁడు కొనుచునుండ
బ్రతుకు మనుజుఁ కన్న గార్దభము మేలు భూ.

సీ. మహితోపకార ధర్మము వహించఁడు గాని యసహాయశూ
రుఁడన్యాపకృతికి, సముచితస్మృతిశాస్త్ర చర్య సేయఁడు గా
ని దుర్భాషణములకు మొనటి చెయ్యి, పుణ్యకార్యారంభ
బుద్ధి గాంచఁడు గాని పాపకర్మకు మతస్థాపకుండు, పరలోక
చింతఁ దప్పఁడు గాని పాపిష్ఠ హింసాకర్మయందు నిష్ఠాగరిష్ఠుఁ
డనుచు భూజనులిట్లు దన్నాఁడుకొనఁగ

నుందుమనుజుండు జీవన్మృతుండుగాఁడె భూ.

సీ. పృథుశౌర్యమున్నఁ జూపింపఁగావలె శత్రుసేనల పైకివేంచే
యునాఁడు, దృఢవిద్యయున్న వాదింపఁగావలె మహారాజ
ధీర సభాంతరాళమునను, వరకవిత్వంబున్న బ్రకటింపవలె
ద్రోహాకారి మూర్ఖులదిట్టఁగాలమందు, అమితధైర్యంబు
న్ననగుపింపవలె మహాఘనవిపద్దశ ప్రాప్తకాలమందు
నగుపరచకున్న చచ్చుపిముఁగులుగాక
వీరులోకపూజ్యులా పృథివీస్థలమున భూ.

సీ. జారుఁడై దుష్టవిచారుఁడై పాపవిచారుఁడై బహుమరాచా
రుఁడగుచు, హీనుఁడై మూర్ఖసంతానుఁడై త్యక్తాభిమా
నుఁడై నిరతాపమానుఁడగుచు, దుష్టుఁడై సజ్జనకష్టుఁడై
కోపసందష్టుఁడై నిజకులభ్రష్టుఁడగుచు, క్రోధియై బంధు
విరోధియై బహుజనబాధియై బుధమనో వ్యాధియగుచు
బరగుచున్నట్టి నిర్భాగ్యనరుఁడుతనదు
పాట్లుయిక్కడయుగునె యూపయినిగాక భూ.

సీ. మేపినందలము పైకెక్కించినను క్రిందికురుకడిఘల్లెల కు
రుకకున్నె, పిల్లిగద్దియఁబెట్టి పూజించిన నుచ్ఛిష్టభక్షణం
బుమఁగగలదె, బలుచక్కెరల యుక్కెరలఁగాకి బెంచిన
గాయకూతలుగూయఁగఁగకున్నె, దున్నపోతుకు మొన్ని
వన్నెలుపద్దిన బురదగోతులలోనఁ బొరలకున్నె
నీచమనుజుని బుధులుమన్నించిపేర
గిలిచినను వాని గుణముఁజూపింపకున్న భూ.

సీ. ఘనమాత్రమద్ధుల కొనఁగనివాఁడు నోరులకల్మికి దుఃఖ
ము దువాఁడు, సంతతదుర్గుణాచారుఁడై దగువాఁడు పరు

లబాధించఁ బొల్పఁడెడువాఁడు, తమ్ములఁజెరుప యత్నము
దలంచెడువాఁడు బుధులతో వైరంబుఁ బూనువాఁడు, పదు
గురుకాదన్న పనులు జేసెటివాఁడు పరధనంబుల కాసపడెడు
సుకవిజనములతోఁ బోరఁజూచువాఁడు (వాఁడు
దుర్గతినిజెందు నిహపరదూరుఁడగుచు భూ.

సీ. పరువుహెచ్చైజను పౌరుషమణగారు కులముగోదావరి కూల
జరుగు, మహిమమర్యాదలు మంటలోఁగలియును చదువులు
సంధ్యలుచట్టువారు, పత్నులుబిడ్డలు పరలోకమేగును గొ
ప్పలుకీర్తులుతుప్పటెక్కు, ధర్మమార్గమునీతి నిర్మూలమై
యుండు సకలప్రతిష్ఠలుసన్నగిల్లు
వంశమందునవొక పాపవర్తనుండు
బుట్టుటనుజేసిబుధులకీ భూమియందు భూ.

సీ. గడియలోపలపెక్కు కల్లలాడఁగవచ్చు నాడినమాట లేద
నఁగవచ్చు, అప్పులుయెగదొబ్బి చెప్పకొమ్మనవచ్చు చుట్ట
లచుల్కఁగాజూడవచ్చు, తనవారసకబాధలఁ బెట్టగావచ్చు
మిత్రఘాతుకవృత్తి మెలఁగవచ్చు, యొరులకొంపలు మా
పనూహసేయఁగవచ్చు తనయులనైన బోఁదరమవచ్చు
గాని యమలోక బాధయొక్కటియుఁగడువ
కఠినచిత్తులకది చేత గాదుసుమ్ము భూ.

సీ. వ్రాసినవ్రాఁతఁదా వ్రాయలేదనవచ్చు తప్పుజేసుకులోన
దాచవచ్చు, నీతిఁదెల్పఁగబోతె బూతులాడఁగవచ్చు పెద్ద
లుకాదన్న బెనఁగవచ్చు, యింటికేగినవారి నెదిరికొట్టఁగవ
చ్చు కానికూటికి వడిగట్టవచ్చు, పలుగుకొయ్యలమాట
పాటిసేయఁగవచ్చు బుధులవాక్యము త్రోసిపుచ్చవచ్చు

గానిక్రూరులు యమభటఘనగదాభి
హతుల బొల్లాకయుండ శక్యంబె తెనసు భూ.

సీ. తల్లిబందెలమారి తండ్రియవ్వలముచ్చు జ్ఞాతిబహు ద్వేషి
భ్రాతకోపి, మరదలుబహుచండి మామగారవివేకి యత్త
దుర్గుణగణాయుత్త భావ, మరిదితంత్రగొట్టుమనిసి కోడలు
మంకు భార్యగయ్యాళి నిర్భాగ్యుడాలు, చెల్లెలుగడుదొం
గయల్లుడు కూళపుత్రుడు దుష్టయుందు
కూతురుపిసాళి. అందరికి పెద్దకార్యగ్రహుడరయుతాను
యిట్టిపురుషాధముని జన్మమేందుకొఱకు భూ.

సీ. కన్నగాఁకి జూదగాఁడుమిత్రుఁడు మద్యపానవృత్తికి కుల
భ్రష్టుగురుఁడు, పరమలోభికి మలభక్షకుండనిపతి గుణహీను
నకుపల్గుకొయ్యతంత్రి. ధర్మశూన్యునకు కృతఘ్నుండుచు
ట్టము మొండివానికిమిత్తయుండగొడుకు, కర్మబాహ్యున
కు సంకరకులుండాప్తుంను దొంగమంచకు లంజకోడునీడ
యగుమనస్సృష్ట సంబంధమమరియున్న
యిట్టివారలెసిరి గాంచికీర్తి భూ.

సీ. తండ్రిదూషించి పెద్దలనుతింపఁగనేల తమ్ములఁజెరిపిపద్ధర్మ
మేల, తల్లినిడన్ని బాంధవపూజనంబేల మిత్రునిఁవిడిచి పై
మెల్లనేల, గురునినిందించి భూసురులవేడఁగనేల బిడ్డనమ్మి
యొకండ్రబెంచనేల, యాశ్రితుసటుదోలి యర్థరక్షణమేల
పనిమిటిదిట్టు దైవనుతియేల
మొఱఁగనేరని మూఢులకేమిచెప్ప
తెలియబడవచ్చు యమసభాస్థలమునందు భూ.

ఊళ్లుదోచుకు రాతిగుళ్లుగట్టఁగనేల యిల్లుబుచ్చుకు తోటలే

యనేల, పరిజనంబ్రోచి ధర్మము సేయంగా నేల దాప్లిగోష్ఠి
సువర్ణదానమేల, మాన్యములొకబళించి మఖముసేయంగ
నేల సాధులంజెరిపి వైశాంతులేల, బంధులసొమ్ముహరించి
భూరియివ్వంగ నేల పరములుగూల్చి గోపురములేల
యిందుకుఫలంబు దేహాంతమందెతమకు
నెఱుకబడుగాక కూళలకేల చెప్ప భూ.

సీ. బురదగోతులలోన బొరలాడుపందికి సారచందనగంధచ
ర్చయేల, పరగళ్ల వెంబడి దిరుగుగాడిదికి విశాలమందిర ని
వాసంబులేల, బయలుపుల్లెలునాకి బ్రతికెడుకుక్కకు స
రసాన్నభక్ష్య భక్షణములేల, యడవులచెట్లెక్కి యాడుకో
తికిరత్న సౌధాగ్రసీమ సంచారమేల
మూర్ఖజనునకు సతతప్రమోదకరణ
సాధుసజ్జనగోష్ఠి ప్రసంగమేల భూ.

సీ. పదుగురుమెచ్చి శాబాసనన్నదిమాట నడిమ్ర్యాగంబుల జి
క్కువడినమాట, వ్యాఘ్రసింహముల నుక్కణగించునదివో
ట గాఖుఃఫలోత్కృష్టమైనతోట, నిండుగాబహు జనులుం
డునదేపేట యిల్లాలుగల్గుట యింటితేట, పరులచేసాధింప
బడకయున్న దెకోట వదివందినడచుచున్నదియబాట
విన్నవారికి హృద్యమైయున్నపాట
కన్నవారికిం జిత్రమైయున్ననాట భూ.

సీ. కలిమెంతగలిగిన దొలంగవాపత్తులు తమకెన్ని విధముల దం
న్నుకొన్న, తపమెంతగలిగిన తప్పదుకర్మంబు తోచకతమ
రెంత దుఃఖపడిన, చదువెంతగలిగిన వదలదుదారిద్ర్యమూ
ర్ఖకెతమకెన్ని యూళ్లుజనిన, బలమెంతగలిగిన బాయదువ్యా

ధులు తమయమెన్నో యుపాయములున్న
యనుభవంబులు దప్పించుకొనఁగ శక్తి
గల్గునే స్వామి నీయనుగ్రహముదక్క భూ.

సీ. కలిమెంతయున్న బీకంటఁ దెప్పగావచ్చు విద్యయెంతున్న గద్దిం
పవలదు, ధనమెంతయున్న మత్తతవహింపగవద్దు దొంత
నం బెంతున్న త్రుళ్లవద్దు, వీర్యంబదెంతున్న విఱ్ఱవీఁగవద్దు
తపమెంతయున్న క్రోధంబువలదు, బలమెంతయున్న దుర్బ
లున దెంతనవద్దు ప్రజ్ఞలెన్నున్నఁ జెప్పంగవలదు
సాటిఁజెప్పినయీ మాటపాటిజేసి
యున్నమనుజులుబహు కీర్తినొందఁగలరు భూ.

సీ. పరవంచనాబుద్ధి పాటిసేయగవద్దు విబుధులతోఁగోష్ఠివిడువవ
ద్దు, యుపకారికపకార మూహసేయఁగవద్దు అన్యులనింద్యో
క్తులాడవద్దు పెద్దలుతగవుజెప్పిన ద్రోహముగావద్దు పరుల
బాగుకు చింతపడఁగవద్దు, పలుగుకొయ్యలను చేపట్టియుండ
గవద్దు శివవిష్ణు దూషణల్ చేయవద్దు
యిదియెఱుంగని కూళలకేలచెప్ప
తెలియఁబడవచ్చు యమునసభాస్థలమునందు భూ.

సీ. ఆత్మకన్యావిక్రయానకునకు మాదూషకునకు కూడు
దుండుదలఁప, వదయుగతూళనా భావభోజికి దురాచారుఁ
డైదగు శిరస్సన్న నరతుఁడు, విప్రవర్గక్షేత్రవిత్తహారికి య
పరాధియాన గ్రహారప్రదాత, సతతసంధ్యాకర్మ నంత్య
క్తునకు మహాశతుఁడునో యజ్ఞదీక్షాపరుండు
యహహాయీకలికాల మాహాత్మ్యమరయ
వింతయైదో చెఁగద ధరాభ్యంతరమున భూ.

సీ. రణభీరువునకు దారుణభయస్థైత్తోఁచు ప్రబలసంగ్రామప్ర
వర్తకుండు, ననృతభాషికి ననహ్యాలాపుఁడై యుండు ఘనత
రసత్యవాక్యప్రియుండు, జడమానసునకు సే్రబుడిగాయవ
లెనుండు నరనారకోటికి ప్రసంగశాలి, పాపకారికిదుష్ట భావ
నుఁడై దగు పుణ్యకార్యారంభ బుద్ధిచరితుఁడ
హాహాయీయుగధర్మంబు లరయదరమె
యిట్టిదుమతులె సుజనులనెన్నుచుండ్రు భూ.

సీ. చందనగంధంబు చర్చసేయుటదోడ్డ బురదదాల్పదె దున్న
పోతుమేన, బంగరుతగటిదుప్పటి గప్పఁగొప్పనె గంగిరెద్దు
కు లేదె రంగుబొంత, రమణీయ రత్నహారముఁదాల్పయొకనీ
టువేసగానికిఁ వెవింత పేస్లు, ఘనతరంబగుసొమ్ము గణియిం
చపరిభ్రాని వారకాంతకు లేదె భూరిధనము
వైభవంబునకివిగావు వరుసలరయ
అమితదానయశః ప్రతాపములుగాని భూ.

సీ. కన్నబిడ్డఁ జంపగణగఁ జూచినయుద తల్లిగాదొకవిషవల్లిగా
ని, తలిదండ్రులకుహానిఁ గలుగజేసినవాఁడు కొడుకుగాఁడొక
పెద్దపడుకుగాని, తనయులనందరఁ దరమికొట్టెడువాఁడ
తాతగాఁడొక యమదూతగాని, తమ్ములఁజెరుప యత్నముల్
జేసెటివాఁడు యన్నగాఁడొక మోటదున్నగాని
తినదుదాయాదులను బోరివదలఁపడేని
నరుఁడుగాఁడతఁడు వానరుఁడుగాని భూ.

సీ. కాయంబుమృదుగతి కంకటిమెరుగునే పుష్పవాసనచీడ పు
ర్వుగనునె, పాయసరుచితెడ్డు బద్దగ్రహించునె తేనెతీపినిఈ
గ్ది తెలియఁగలఁదె, సానచేఁదనుగంధ సౌరభ్య మెఱు/

నూత్రింబుమహాకీర్తి శుద్ధిగనునె, జలముమాహాత్మ్యంబు
దెలియఁదీర్చునెకప్ప అడవియోషధి సత్యమరయఁగలదె
తులువమానిసి పెద్దలఁగలిసియున్న
గాని వారిగుణంబులు గాంచఁగలఁడె భూ.

సీ. ఎలుకలఁజంపి పిల్లులకుఁబెట్టించి గువ్వలకునుమాడి సాళ్వ
ములఁ గొసఁగి, కప్పలఁబట్టి నీర్కాట్లకొప్పించి లేళ్లఖండిం
చి తోడేళ్లకిచ్చిఁ, బలుదుప్పులనుద్రుంచి పులులముందటఁ
బెట్టి బక్కల నక్కలపాలుచేసి, ఫలవృక్షవనము కట్టెల
క్రిందఁజూరిచ్చి పొట్టచేలోగ్గిసి యాఁగోతు మేపి
నట్టితమువంటి ధర్మాత్ములవనిలోన
గలరెయని మోసకోయ్యలుఁ బలుకుచుంద్రు భూ.

సీ. గడుపిశాచముకీతి నెడపక భక్షించి గొత్తుసూకరపుట్లఁ గ
డుపుపెంచి, గాడిదెచికిఁ ౦ము గతిఁ వళ్లికించి గొప్పయాఁ
బోతులాగున మదించి, ముదికోఁతిలాగున మొకముబిడా
యించి వరఁడుపోలికె యిక్కువలుగపించి, దున్నచొప్పున
పెద్దపిన్నలఁ దొలగించి తలఁపుచున్నశుకంబు గతిచరించి
మించితాఁబెద్దనంచు గర్వించియున్న
హీనునకు గీర్తిగల్గునా యెంచిచూడ భూ.

సీ. కౌటిల్యమెక్కువ కార్పణ్యమధికంబు మాత్సర్యమురవు
దుర్మదము తరుచు, కోపంబుగాటంబు క్రూరత్వము ఘ
నంబు గర్వంబులావు మూర్ఖతదొడ్డ, దారుణత్వము
పెల్లు దార్ఢ్యమతిగొప్ప జారత్వమెచ్చు దౌష్ట్యంబుపెక్కు
చాంచల్యగుణము విస్తారంబు చాపల్యమతిమాత్రమన్వా
యగతిసమృద్ధి

గలిగివర్తించు పాపచిత్తులుహాసించి
మెగ్గులెన్నుదు రార్యుల సిగ్గుమాలి భూ.

సీ. సదమలస్తుత్య వంశమునకు దౌర్జన్యకారి హీనుని బెద్దగాన
మర్చి, సంతతసాధు నిశ్చలపుణ్యావర్తికిఁ బలుగుగ సూర్యాలిని
భార్యఁగూర్చి, బహుధర్మకీర్తి తత్పరునకు దుర్ణయాకరుమూ
ర్ఖుఁ దనయునిగానొనర్చి, సగుస సౌందర్య లక్షణకళావతికి
ముష్కరకురూపుని భర్తఁగాఁగుదిర్చి
అబ్జభవుఁడు తదీయపూజ్యత్వమెల్లఁ
బనికిరానియ్యడవి యేమిపాపమొక్కొ భూ.

సీ. కొండంతవిత్తంబుఁ గూడఁబెట్టిననేమి దానహీనుండైన
మానవుండు, నిఖిలవిద్యాభ్యాసనిపుణుఁడైననునేమి యమిత
దుర్గర్వాంధుఁడైన మనుజుఁ, డురుతరసంపత్తు గాదవియుండిన
నేమి దీనతపోశూన్యుఁడైన జనుఁడు, బహుకాలమాయువు బ
డసియుండిననేమి యపకీర్తిభాజనుండైన నరుఁడు
యిట్టివారల గొప్పలనెన్నుచున్న
పురుషునవివేక మెంతనిఁబొగఁడవచ్చు భూ.

సీ. చతురంగబల సముద్ధతినిగాఁ గ్రాలిననేమి యాసన్నరక్ష నేయని
నిష్కృష్టుఁ, డిద్ధరాతలమంత నేలుచుండిననేమిబుధులఁబోషిం
చని మూర్ఖచిత్తుఁ, డన్యదేశంబుల నాక్రమించిననేమి వ్రి
జమూర్తి భావిఁ బ్రోవనిఖలుండు, బిరుదుటెక్కెంబులు పె
ట్టుకొనిననేమి శరణాగతులను బెంచనిదురాత్ముఁ
డిట్టివారల సౌభాగ్యమెందుకొఱకు
వీరిఁగొనియాడఁ బోడపన్మౌరిగాని భూ.

సీ. వ్రిభువాజ్ఞకోలఁదియే ప్రజలమర్యాదలు పతిశిక్షకోలఁది

యే సతిగుణమ్ము, భాగ్యంబుకొలఁదియే బంధుసన్మానంబు
తిండికొలందియే దేహపుష్టి, మాటతీర్పుకొలంది కూటమున
డవళ్లు నేలమంచికొలంది చేలపంట, గురుబోధనాప్రౌఢికొ
లఁది శిష్యుల తెల్వి తండ్రిప్రీతికొలంది తనయువృత్తి
గానియొక్కవ తృణమంతగలుఁగఁబోదు
తో చకూరకె చింతించిదుఃఖపడిన భూ.

సీ. తిండిపోతుకుఁగూటి తుండయందునె భ్రాంతి దురితాత్మునకు
గురుద్రోహచింత, కామాతురునకన్య కాంతారతాసక్తి
పలుగుకొయ్యకుఁ గానిపనులతలఁపు, పాపకారికి సజ్జనాపకా
రవిచార మతిహీనగుఁశకి నీచానురక్తి, క్రూరచిత్తునకు స
ద్గోష్ఠిజనద్వేష మతిధనాకాంక్షికన్యాయబుద్ధి
బాయఁజెప్పఁడు నారటపాలికర్త
మోట్టిదియుకాని తెలుపఁగరాదెవరికైన భూ.

సీ. దుర్బుద్ధిబలువైనఁ దొలఁగునుసంపత్తి కృపణత్వమొదవినఁ గీ
ర్తి మళ్లు, నన్యాయమెచ్చిన ననికారసూతును మదముదట్టి
నఁజనుమార్గవంబు, జారత్వమెచ్చిన సన్నగిల్లుపరిష్ఠ కు
టిలత్వమురువైన గొప్పచెడును, గర్వంబుతరుచైన గౌరవం
బుఁదొలంగు దరిద్ర్యాసపెల్లైన ధర్మముడుగు
యివియెఱుంగక వర్తించుహీనజనులు
పనికిరాకుందురు గడ్డిపరకకైన భూ,

సీ. పరిభువుమర్ణయుఁడైన పరిజనుజేసినకర్త పతిపరకుండైన
భార్యకర్త, అర్థానికుఁడు లోభియైన నర్థులకర్త కరణము
చెడుగైన కాపుకర్త, తండ్రిదుష్టుఁడైన తనయువర్గము

కర్మ తల్లినిర్దయుఁడైన పిల్లకర్మ, క్షితిచిక్కఁ జేరినచేని
యాతనికర్మ కుటిలుఁడైననరుండు కులముకర్మ
గానివారలదుష్కర్మ గామతలఁప
మొఱఁగసేగకవారి నెగ్గెన్నరాదు భూ.

సీ. కవిజనంబుల నుపద్రవముఁ దల్చుటముప్పు బలవంతుతో
వైరపడుటముప్పు, దేశాధిపతిని నిందించఁ బూనుటముప్పు
గ్రామాధికారితోఁ గలఁకముప్పు, చెడి చుట్టమింటికిఁ జేరఁబోవు
టముప్పు జూదగులతోఁ బొందు చేతముప్పు, భార్యకుఁ జనువి
చ్చి పాటిసేయుటముప్పు పదిమందికాదన్న పనులుముప్పు
తొలుండికొయ్యలమాట నమ్ముకొని బుధులు
పాడుతంటాల పనికడ్డపడుటముప్పు భూ.

సీ. పరమమూర్ఖుండైన సరసాగ్రగణ్యుండు శుద్ధజడుండైన
బుద్ధిశాలి, సంకరకులుఁడైన సంపూజనార్హుండు యవివేకి
యైన విజ్ఞానవ్రతుండు, గడుపందయైన పరాక్రమశౌర్యధు
ర్యుండు మలభక్షకుండైన మాన్యగుణుఁడు, పరుషభాష
ణుఁడైన బహువాక్యచతురుండు ధర్మశూన్యుండైన తగవు
యనుచు బొగడికఁ గాంతురీయవనియందు (పెద్ద
హీనులైనను వ్యవహారమునానియున్న భూ.

సీ. సాహసౌదార్య పౌరుషశాలియాతఁడు పావనవంశ సంభవుఁ
డతండు, నిఖిలవిద్యాభ్యాస నిపుణుఁడాతఁడు మహాదానక
ళాధురంధరుఁడతండు, అంచిత చతురుపాయజ్ఞుఁడాతఁడు
బుద్ధికుశలుఁడాతఁడు పూజ్యగుణుఁడతండు, సదమలకీర్తివి
స్తారుఁడాతఁడు భవ్యసరససౌందర్యలక్షణుఁడతండు
మోక్షసిద్ధాత్రిఁ బదిపల్లెలేలుచుండు

నతఁడుసర్వజనోత్త ముండనఁగఁబరగు భూ.

సీ. కుక్షింభరుని బుధరక్షాపరుఁడంచు నతినికృష్టునిమహాత్యా
గియనుచు, బహుబీజసంభవుఁ బరమపావనుఁడంచుఁ జంచ
లాత్ముని ధైర్యశాలియంచు, దౌర్జన్యకారిని ధార్మికోత్త
ముఁడంచుఁ గఠినచిత్తుని దయాకరుఁడటంచు, జారకర్ముని ప
రదారవర్జితుఁడంచు, నుత్తమాధముని శాస్త్రవేత్తయంచుఁ
గవులుకక్కుర్తిచేతను గడుపుకొఱకు
సన్నుతింతురుమదిలో విచారపడక భూ.

సీ. వందితశ్రేణికిఁ బ్రబలమాత్సర్యంబు ఘనకవీంద్రులకుయా
చనగుణంబు, భాగ్యవంతులకు వైభవమదోద్రేకంబు స
త్కులోద్భవులకు జారవృత్తి, ధరణీసురులకు సత్కర్మాన
పేక్షిత విద్యాధిపులకు దుర్వ్యసనయగరిమ, నరనాథులకు నీచ
పురుషసాంగత్యంబు తాపసోత్తములకు, దామసంబు
నలువగల్పింపడేని తన్మహిమఁబొగడఁ
దరమెయెవ్వరికైన యుద్ధాత్రియందు భూ.

సీ. కలిపురుషప్రీతి కాస్పదులైదగుమోట పశులగావరులు భూపా
లురైరి, చెడుగులంటులకెల్ల బోడమినగడుత్తొత్తుకొడుకు
లుదారులైరి గురుతుదనర, జారచోరులు దురాచారులన్యా
యప్రచారులు ప్రబలులైగెరుచుండిరి, మాలలుతమ్ముల్లో
మంగళ్లనంబులు బలువెఱ్ఱులైరిభూతలమునందు
నౌరయీయాయుగధర్మంబు లరయమదికి
విస్మయకరంబులై గనుపించుచుండ భూ.

సీ. వలువులుఖీయన్న పనులు పెక్కొనరించి పలుమరుపరుష
భావలువచించి, పూటపూటకు మాంసపుంజముల్ కబళిం

చితనవైభవమున మాత్రతవహించి, పలుకొండెలను పెద్దల
జేసిమన్నించి బుధసంగతి కసహ్యబుద్ధిగాంచి, అన్యాయ
మున విత్తమార్జనఁగాంచి పెల్లుగాఁదిండిచేయొల్లఁబెంచి
యించుకంతయు సద్వృత్తి యెఱుఁగనట్టి
హీనునకుఁబౌరుషము గద్దయెంచిచూడ భూ.

సీ. అంగడంగడ బిచ్చమడిగివేసాల్ వేసి గాబులుదెచ్చి పైజా
ర్లుబట్టి, బాజార్లుదుడిచి సవారీలుమోసి గుర్రాలమేపియు
గుడిరాళ్లుద్రివ్వి, పాగచుట్టంబిల్చి గంగంపుచావలయిళ్ల
కావలియుండి యెఱుకసెప్పి, పశువులగాసి తెప్పలుదీసి ముం
డలదార్చి లంజలకుఁబాదంబులొత్తి
పాట్లఁబడిమీఁద దొరయైన వాఁడుధర్మ
నీతిమార్గంబు నడువగా నేరగలఁడె భూ.

సీ. ప్రజలనందఱబాధ పరుచుటకై బుట్టి యాచకాళుల దిట్టియ
వలగొట్టి, సరసమహాక వీశ్వరుల కెగ్గులుగొట్టి కొండెల
నలుగురఁగూడగట్టి, పూర్వప్రశస్తలంబు భూమిలోనికిమట్టి
పండితోత్తముల రాకుండఁబట్టి, బీదలమనవిదెల్పిన మా
ర్గముగను వెట్టి ప్రబలనంపత్తి గర్వమునదొట్టి
నట్టికూరిరన్నపాలుఁడు గట్టిదనము
దిట్టముగ భవ్యకీర్తి చేపట్టఁగలఁడె భూ.

సీ. పలుగుగయ్యాళి దెబ్బలగండుపంగాడి మాలుగఁబోతు
బల్మాయలేడి, పిశినిగొట్టుపిసాళి పెంకెబొంకులపుట్ట చెడు
గు నిక్కులయిక్క చెనఁటిపంతం, టకుటాజుకల్లరి టాటో
టుగడుమోట బందెలపుట్టిల్లుయుందగత్తె, రంతులరాట్టంబు
రవ్వలమారి తంటాకోరు రంతులరావుముచ్చు

యిట్టి శృంగారపు పెండ్లాము నేలుచున్న
నసుకబోర్నాగ్యదశయెన్న నెయెరులనశమె భూ.

సీ. దానధర్మవిచారవిహీనమానసురాలు సకలమానవా పా
దజన్మురాలు, గుణవతరాశేక మద్గుణ గణాన్వితురాలు బ
హుజనోపద్రవ సహితురాలు, భూతభేతాళ ప్రభూతభీక
రురాలు నతతాన్యనిందా విచారురాలు, భూరికోపవికార
భావదారుణురాలు పరజనద్రవ్యాపహారణురాలు
యెన్నటువంటి పెండ్లాము నేలుచున్న
పురుషుని యభాగ్యమెంతని బొగడవచ్చు భూ.

సీ. తలుకుమిటారి పూవింటుచేకటారి బంగరుబొమ్మ క
ప్రంపుదిమ్మ, యన్నులమిన్న చిన్నసంపెగగున్న గో
మునదుదీవి గుజ్జుమావి, వన్నెలదొంతి మవ్వంపుపువ్వుల
బంతి రతనాలతేట నరాలమూట, వందువెన్నెలసౌరు బలు
మానికపుతీరు వలపులమొలక్కు మేల్తలుపుచుక్క
యనదగినయున్న చెలిగూడియలరుచున్న
పురుషునియదృష్ట మెంతని బొగడవచ్చు భూ.

సీ. గమనమవంచు చక్కనిమల్లెపూచెందు తమ్మివాల్గొమ్మ
చేపమ్మపందు, నిగనిగలాడు బల్సొగసు కల్వసరంబు
రంగారు బంగారు రంగు రంబు, చకచకలీను మానికెపుతీ
రు సలాకనీటొప్పు కప్పువన్నెటివాక, మిలమిలమెఱయు
క్రొమ్మించుమించులతీరు తలతెలల్చూపు ముత్యాలకోవ
యెన్నయిటువంటి లే యన్నుమిన్న దొరకు
మున్నునిన్ను నుతుల్ గొన్నయన్నరునకు భూ.

సీ. చిరతరసౌభాగ్య గరిమపార్వతికొలి వరభోగములశచీ త

రుణింబోలి, బహుతరోత్కృష్ట సంపదనిందిరనుబోలి చతుర మంజూక్తి భారతినిబోలి, రూపవిభ్రమ కళాసమాఢినిరతిబో లి సంతతక్షమను భూకాంతబోలి, భూరిపాతివ్రత్యమున న రుంధతింబోలి ఖ్యాతిసంతానాప్తి నదితింబోలి

చెలఁగుచున్నట్టి యిల్లాలుగలిగెనేని
పురుషమణి పుణ్యమెంతని పొగడవచ్చు భూ.

సీ. నుదతులమురిపెంపు సొలపుపాటలకును ననబోండ్లచిన్నారి నగవులకును, మగువలగడితంపు సొగసుచెవులకును యువిదలగడువింత యొప్పులకును, చిలుకలకొలుకుల చిన్నవన్నెలకును నతివలదగ్గ యొయ్యారములకు, మొలతలనీటౌకు మేలకోపులకును చెలియలబలితంపు చెలువములకు

బలునిరాబారి పెద్దలేవలసితొల్లి
జిక్కురనివించు యొరులకుఁజెప్పనేల భూ.

సీ. భామలచెలువంపు మోముదమ్ములకును నబలలేజెక్కుటద్దములకు, కాంతలసింగంపుఁగబ్బిగుబ్బలకును నంగనామణుల నూగారులకును, కలకంఠకంఠుల కమ్మవాతెఱలకు సుందరాంగుల వాలుఁజూపులకును, పల్లవపాణుల మెల్లని నడలకు మందయానలముద్దు మాటలకును

గాంచిపులకించి ధృతిసంచలించకుండ
నిలువఁగాశక్యమానె యానలువకైన భూ.

సీ. ఒకమారువాసంత పికపథూకాకలీధ్వనిందృకర్ణ నాదములదించి, యొకమారునిర్మల ప్రికటశరత్చంద్ర చంద్రికా రుచిరహాసములనెరపి, యొకమారునిశితదర్పక ధనుర్జ్యాముక్తశరజాలనిభకటాక్షములనించి, యొకమారురత్న

కందుకచారు కుచలసత్కాంతు లొక్కించుక గానుపించి
తరుణులెంతటి ధీరుల ధైర్యమెల్లఁ
జూరగొందురు కన్నెత్తి జూచిరేని భూ.

సీ. ఒకమారు కెమ్మోవి యొగపురాణింపంగ సూటిమీటఁగ
చిన్నిపాటపాడి, యొకమారుఁగుబ్బల యుబ్బునసడలిన ప
యిటమెల్లనె పొందుపడఁగ దిద్ది, యొకమారుగడితెంబు టొ
య్యారములు దోపఁగిలకిలమనుచు నవ్వులనుఁజొక్క, యొ
కమారుతేనియ లుట్టిపడ్డటువలె జిలిబిలిముద్దు పల్కులచేఁ
చెలియసేరితి పురుషుల జిత్తములను (నర్చి
గరుగజేతురు భృత్యులు గాఁగతమకు భూ.

సీ. అన్నదమ్ములు కర్మనాని మొత్తుకొందురు అక్కచెల్లెండ్రు
హాయనుచుందురు, చుట్టాలుపదుగురు చుల్కఁగాఁజూతు
రుతల్లిలోలోపల ద్రుళ్ళుచుండు, జ్ఞాతివారలుచాల చప్పట్లు
గొట్టుదురు వదినెగారులు దెప్పగమము చుందురు, యిరుగుపొ
రుగుల ... రు యిండ్లకురానీరు పెండ్లిండ్లకైనను బిలువరె
శ్రీహరిదాసుల తనమెంత చెడ్డతప్పు (వరు
యెంచఁగా నాఁడుదానికి యేది లేదు భూ.

సీ. తలక్రిందుగాను వేదముఁజెప్పఁగావచ్చు బహుమంత్రసి
ద్ధులుఁ బడయవచ్చు, సకలశాస్త్రములు పఠియించగావ
చ్చు తీర్థయాత్రసక్తిఁ దిరుఁగవచ్చు, సతతోపవాస నిష్ఠ
లుగాంచగావచ్చు సర్వపురాణముల్ చదువవచ్చు, నృత్తగీ
తాములన్నియు నేరఁగావచ్చు నఖిలగారుడవిద్య లాడవచ్చు
గానిదారిద్ర్యబాధ యొక్కటియుఁగడువ
శక్తిఁగలుఁగదు యేలాటిజనునికైన భూ.

సీ. క్షితినాథుచేత తాజీవ మొందఁగవచ్చు బుధులచే మన్ననఁ
బొందవచ్చు, జనులలో బహు యోగ్యుఁడను పించుకొనవ
చ్చు బుధులలోపలఁ గొప్పఁబొందవచ్చు, జ్ఞాతులచే మహా
స్తవముఁ జెందఁగవచ్చు కులములోఁ బెద్దయై మెలఁగవచ్చుఁ
బరులచేఁ బాదముల్ పట్టించుకొనవచ్చు వీరులలో ఖ్యాతి వ
నవనిలోపల యెట్టివాఁడైనగాని (లయవచ్చు
యంచితంబుగ పడికాసుఁబ్బియున్న భూ.

సీ. ఉదయాస్తమయముల నొగిసిద్రిఁగనువాని బలువరుకొం
డెముల్ బలుకువాని, సతతంబుపరుషభాషలు వచించెడి
వాని యన్యాయవర్తనుండైనవాని, బహుగర్వియైన
భార్యఁగూడనివాని మలినదాసీక్రీడనలుపువాని, కొఱగా
నిసంకరకులుల గూడెడివాని కాళ్లకు వడిగట్టువాని
క్షితిని యిటువంటి జనునిలక్ష్మి కటాక్ష
మానదరయఁగ యించుకంతైనగాని భూ.

సీ. తనుఁదాను నుతిఁజేసుకొనెఁడువాఁడొక మూర్ఖు వలకన్నవ
నిసేయువాఁడు మూర్ఖు, పలుగు పెండ్లముఁ జేపట్టువాఁడొ
క మూర్ఖు చాడిచెప్పఁగఁ బూనువాఁడు మూర్ఖు, తనకన్నఘ
నుఁడు లేడనెఁడు వాఁడొక మూర్ఖు వనితకుఁ జను విచ్చువాఁ
డు మూర్ఖు, కొఱగానివారల గూఁడువాఁడొక మూర్ఖు ప
లుగాకివలె పేలువాఁడు మూర్ఖు
దనరితనవాండ్రు జేసినతప్పువనికి
మోదమలరెఁడు వాఁడొక మూర్ఖు సుమ్ము భూ.

సీ. దుర్గయోధోద్యోగికిఁ బూర్ణాయువదిసున్న కుటిలచిత్తునకు న
ద్రోష్టిసున్న, పాపచిత్తునకుఁ బరమార్థమదిసున్న కూ[illegible]

తుమ్రనకు సాధుగుణముసున్న, సజ్జనద్వేషి కీశ్వరసహాయ
మునున్న జ్ఞానహీనునకు మోక్షంబుసున్న, ధర్మహీనునకు
నుత్తమలోకగతిసున్న కామాంధునకుఁ బుణ్యకర్మసున్న
బహుదురాచారుఁడై బరఁగుచున్న
జనునకీధరమాకటాక్షంబుసున్న భూ.

సీ. వచ్చినయపకీర్తి చచ్చినపోవదు తీర్చిపుచ్చఁగ నవ్వతీర
దెపుడు, చేసినకర్మంబు చెల్లదుకుడువక చావుదప్పదు
యెంతజడిసియున్న, దేహాంతమునఁగాని తెలియవుదనపా
ట్లుజననిందకంటెనుచావుమంచి, దైవంబుతన్నుమాత్రమె
బ్రోమచుమండడు పనుగుమమాట తప్పదుధరిత్రి
యెంతబలువైనదౌర నాశ్రయించియున్న
గలుగనేరదు భాగ్యహీనులకు మేలు భూ.

సీ. తనవారలాతెవారని భేదమరయఁడు దివిరియాపదల నొం
దించుటకును, శత్రుమిత్రులయందు సమమైనబుద్ధిగాశిక్షిం
చుచుభంగించిఁజెరుపుటకును, ఉపకారినపకారి నొకరీతిఁగాఁ
జూచి గావించునెంతటి ఘోరమైన, గురువునుదైవ మేకో
భావమనుకొని దాడరిచేయును యెంతద్రోహమైన
అనుమసీరీతి జనులుతన్నాఁడుకొనఁగ
బ్రతుకుమనుజుండు జీవచ్ఛవంబుగాఁడె భూ.

సీ. పెద్దతెవ్వరుపేరఁ బిలిచిమాటాడకు భార్యయెప్పుడు తూల
బలుకుచుండు, బంధువులెనలుగురు పాటినేయుఁగఁబోరు త
నవారలంత చీకొట్టుచునుందురు, పరమార్థసాధనోపాయ
కర్మమడంగు నిల్లునొళ్ళునుఁగూడ గుల్లయగును, అంటిపొం
దినవార లందఱుతేలికబట్టి బల్గగ్గిలు గొట్టుచుండు

తవనిలోపల జారత్వమరయహాని
యొంచిచూచిన బుధునికేది లేదు భూ.

సీ. పితృమాతృలకు మనఃప్రీతిగా మెలఁగుచు గురువులపై భ
క్తిఁ గుదురుకొలిపి పెద్దలగనిచాల ప్రేమఁ బూజింపుచు దీను
లఁ బోషించి తెలివెఱిఁగి, బంధువిధేయుఁడై బహుజనమిత్రుఁ
డై సాధుసజ్జనగోష్ఠి సలుపుచుండి, పరకాంతలను మాతృ
భావంబుఁ గాఁ జూచి సంతతధర్మప్రవర్తనుఁడగుచు
మెలఁగుచున్నట్టివాఁడె పోదలప భవద
ఖండ కారుణ్యమునకుఁ బాత్రుండగును
భూరిమహానస కోలంకపురనివాస
మదనగోపాల రాధికా హృదయలోల.

శ్రీ

# —ఆంధ్రభాషావిలాసిని—

—:o:—

ఇదియొక తెలుఁగు మాసపత్రిక,

పత్రికాధిపతి, కావ్యనిధి,

శ్రీ చలికాని లచ్చారావుగారు

ఇందు సుప్రసిద్ధకవులు రచించిన పద్యకావ్యములు, గద్యకావ్యములు, నాటకములు, శతకములు, పూర్వకవుల యముద్రితగ్రంథములగు పురాణప్రభృతులు ప్రకటింపఁబడు చుండును.

సంవత్సరమునకు చందా 2—0—0 లు మాత్రమే.

—

వలయువారు, కార్యదర్శి,

ఆంధ్రభాషావిలాసినీ కార్యస్థానము,

చిత్రాడ,

పిఠాపురంపోస్టు, గోదావరిజిల్లా.

శుభమస్తు.

# శ్రీవేంకటాచలనిలయశతకము.

శ్రీరమణీ హృదయాబ్జ వి
హారా పరమేష్ఠి శంకరాఖండల బృం
దారక వినుతాచారా
హార యశస్సార వేంకటాచల నిలయా.

శారద బుద్ధివిశారద
పారద పరిశుభ్రవర్ణ బలపిమదీయా
దార వచనరచనా సువి
హారిణియాంగాత్ర వేంకటాచల నిలయా. 2

మృత్యుంజయు ప్రియతనయుఁడు
ప్రత్యూహము విఘ్నరాజి బలముడిపి సదా
కృత్యాద్యంతము లరయుత
మత్స్యోత్తమ లీల వేంకటాచల నిలయా. 3

ఈశుఁడు సంతతవినత ది
గీశుఁడు వరసిద్ధసాధ్యగీర్వాణ కృపా
వేశుఁడు పరమేశుఁడు న
న్నాశుగతిం బ్రోచు వేం. 4

పరమేష్ఠి పరమదయతో
చిరజీవమొసంగి రక్షసేయుతమని యా
దరమున వినుతించెదఁ గర
మరుదా వాఙ్నియతి వేం. 5

నిను నమ్మి కొలుచు జనముల
కనుపమ చిరసౌఖ్యదాయి యా సత్పదవిన్
గొనకొని దయచేసెదవని
యనుగదనిగమములు వేం. 6

అనుదినము వేడుచుంటిని
విను మొండొకదైవ మెందు వెదకిన లేదం
టిని వింటిని వినలేదని
యనుమంటిని బలుకు వేం. 7

రారాదా మముఁగనుగొని
పోరాదా భక్తనమితిఁ బ్రోచుట కభయం
బీరాదా కృప లేదా
యారా కానిమ్ము వేం. 8

కరినరసి బ్రోచితనియెడి
గురుతరమగు నీదుకీర్తి కోయని పొగడన్
దురితముల నడఁచి కృప న
న్నరయఁగ రక్షింపు వేం. 9

ఘనుఁడవనుచు నిను వేఁడిన
వినుచు దయామృతసువృష్టి వెల్లివిరియఁ జే
సినగాక ఘనత గలదా
యనుపమగుణజాల వేం. 10

సిరిగలిగిన దనవారలఁ
గరనురసి యనుగ్రహింపఁగావలె గాకీ
తెరగున నుపేక్ష తగునా
యరుదాయె నిదేమి వేం. 11

కుధరం బెత్తుటకంటెను
బృథుగతి శిలదన్నుకంటె పృథ్వీ న్గిటిలీ
లధరించుటకంటెను భర
మధికమె కృపఁగనుట వేం. 12

వెన్నుఁడవు నీవు నిజమని
యన్నానే కాని గొల్లయతివల నిండ్ల
న్వెన్నలు ముచ్చిలితని ని
న్నన్నానా నేను వేం. 13

వాదించెదఁ గృపగనుమని
మోదించెద నీచరిత్రములువిన దయసం
పాదించెద నుతుల సదా
హ్లాదాహతఖేద వేం. 15

పరిభవమున ద్రౌపది ని
న్నరుదుగ నెదఁదలఁప నక్షయాంబరములు చే
కురె గురువరుసభగల తన
యరులాశ్చర్యపడ వేం. 16

భరపడియెడి దానసము
ద్ధరణము నీబిరుదెయౌను దార్క్షాణం బా
కరిబ్రోచుటె నిర్దయ నీ
కరయఁగ మును లేదు వేం. 1

వినుతచరిత్రుఁడవే యని
యనుదినము నుతింతుఁగాని యాభీరవధూ
జనవసనహారివని ని
న్ననఁగలనా నేను వేం. 17

నీకై వ్రతోపవాసము
లేకాంతఃకరణవృత్తి నేఁజేసితి నీ
రాక వ దిఁగోరుచును సుగు
ణాకర కరుణింపు వేం. 18

పాకరిపువినుత శ్రితజన
లోకాంచిత పారిజాత లోకేశ దయా
లోక వినుతింతు నిను సుగు
ణాకర దయఁజూడు వేక. 19

ధరణీపులవేడ నత్యా
దరమున బెఱదైవతములఁ దలఁచి నుతింప
న్గరుణాదలిర్పఁగఁ ద్వరలో
నరయుము నీవాఁడ వేం. 29

పరమోపకారివని నీ
చరితలు ప్రకటించుఁగాని చయ్యన వినుమా
గురుతుఁనను దయను బ్రోచుట
హరిహయనుతచరణ వేం. 21

ఏతన్మాత్రుఁడవా ప్ర
ఖ్యాతిం జగములను గావఁగా వెలసితివో
శీతోష్ణకరవిలోచన
భూతురత యిఁకేల వేం. 22

పలుదెఱఁగులనిను బిలిచితి
దలఁచితి నెమ్మదిని హృదయతామరసమునన్
నిలిపితిని కేమిజేసెద
నలఘుగుణాభరణ వేం. 23

భారము నీయదియని నే
సారమతి స్నుతులొనర్తుఁ జయ్యనదయతో
క్షీరముననో నీరముననో
యారసినను ముంపు వేం. 24

భారమనక క్రోధారుణ
ధారాదృక్సమితివెలయఁ దతమదరిపుసం
హారావిచార నూనవి
హరివి గావయ్య వేం. 25

భండనమున దర్వీకర
కాండము రవిసుతుఁడు వేయఁగాఁ దచ్ఛరమా
ఖండలసుతు దునుమమి నీ
యండయె కాదయ్య వేం. 26

పాండురవర్ణుఁడు సుమకో
దండవిపక్షుఁడు దిశావితతివసనుఁడు బ్ర
హ్మాండోదరుఁ డీశుఁడు నీ
యండనె మదిఁగోరు వేం. 27

సకలాశాధిప విలస
న్మకుటాంచత్పద్మరాగ మాణిక్యవిభా
ప్రకటీకృత పదయుగళా
అకలంకా వరద వేం. 28

నీకళ్యాణ గుణంబు ల
నేకంబులు నేనుతింప నేర్తునె త్రిదశా
నీకంబు జాలదనఁగ వి
భాకర శశినేత్ర వేం. 29

పూతన విషవక్షోజము
పోతమవని నీవుఁ గుడువఁబూనిన నసువు
ల్వాతఁగొని యీవె యొగ్గస
కాతత మోక్షంబు వేం. 30

గొల్లఁడనఁగ నెగడినసడి
తల్లినిగనుగప్పి పరుల దధినవనీతం
బెల్లెడలఁ గొంటివనియెడి
యల్లరి పోదయ్య వేం. 31

మృదువచనంబులఁ గర్కశ
హృదయము పేశలత నొందు నేయాదిధుతీ
పదమెత్తిఁగి నీవెదయఁగను
మదయత వే విడువు వేం. 32

ఒప్పరయఁగ నాదిని నీ
వప్పులఁ బడియుంట దెలిసె నాశ్రితులిఁక ని
న్నప్పుకొన నేమియనఁగద
వప్పా కరుణించి వేం. 33

వరగోవర్ధన మెత్తుట
నెరుఁగమె పాలకునుతాల నెత్తుటయె పురం
దరుఁ గెల్చి యాదవుల మే
లరయుటకై కాదు వేం. 34

గురినిలిపి నీపదాబ్జము
లిరవుగఁ బూజించువారి కిహమునధనగో
తురగేభ దానదాసిక
లరుదా పరమొదవు వేం. 35

కరుణారసధారను నా
దురితాగ్నులనడఁచి ప్రేమతోఁ బ్రోవు సు
స్థిరముగ నీవాఁడను సు
మ్మరికాననదహన వేం. 36

ఆరయ గామోర్వర నీ
కారుణ్యకటాక్షవృష్టి గలిగినయెడ ము
కాఙ్క్షఫలించుట యరుదా
యారసి దయఁజూడు వేం. 37

దినకరునిచేత దుహినము
ధనమున దారిద్ర్యవితతి తరలినయటు నీ
వినుతకథాశ్రవణముచే
ననయం బఘమడఁగు వేం. 38

దయగల దేవుఁడవని నే
భయభక్తులఁ బిలుతు చక్రపాణీ యనుచు
న్నయమార్గమానె పలుకమి
యయయో వింతాయె వేం 39

పలుగాకిని కఠినుఁడ ని
శ్చలచిత్తుఁడగాను భక్తిజాడలెఱుఁగ ద
ప్పులువట్టక దయతోఁగను
మలఘుగుణాభరణ వేం. 40

నీకళ్యాణ గుణంబుల
నేకంబులు నేనుతింప నేర్తునె త్రిదశా
నీకంబు జాలదనఁగ వి
భాకర శశినేత్ర వేం. 29

పూతన విషవక్షోజము
పోతమవని నీవుఁ గుడుపఁబూనిన నసువు
ల్వాతఁగొని యావె యొగ్గస
కాతత మోక్షంబు వేం. 30

గొల్లఁడనఁగ నెగడినవడి
తల్లినిగనుగప్పి పరుల దధినవనీతం
బెల్లెడలఁ గొంటివనియెడి
యల్లరి పోదయ్య వేం. 31

మృదువచనంబులఁ గర్కశ
హృదయముపేశలత నొందునే యాదిధుతీ
పదమెఱిఁగి నీవెదయఁగను
మదయత వే విడువు వేం. 32

ఒప్పరయఁగ నాదిని నీ
వప్పులఁ బడియుంటదెలిసె నాశ్రితులిఁక ని
న్నప్పకొన నేమియనఁగద
వప్పా కరుణించి వేం. 33

వరగోవర్ధన మెత్తుట
నెరుఁగమె పాలకునుఱాల నెత్తుటయె పురం
దరుఁ గెల్చి యాదవుల మే
లరయుటకై కాదు వేం. 34

గురినిలిపి నీపదాబ్జము
లిరవుగఁ బూజించువారి కిహమున ధనగో
తురగేభ దాసదాసిక
లరుదా పరమొదవు వేం. 35

కరుణారసధారను నా
దురితాగ్నులనడఁచి ప్రేమతోఁ బ్రోవు సు
స్థిరముగ నీవాఁడను సు
మ్మరికాననదహన వేం. 36

ఆరయ గామోర్వర నీ
కారుణ్యకటాక్షవృష్టి గలిగినయెడ ము
కామ్యసుఫలించుట యరుదా
యారసి దయఁజూడు వేం. 37

దినకరునిచేత దుహినము
ధనమున దారిద్ర్యవితతి తరలినయటు నీ
వినుతకథాశ్రవణముచే
ననయం బఘమడఁగు వేం. 38

దయగల దేవుఁడవని నే
భయభక్తులఁ బిలుతు చక్రపాణీ యనుచు
న్నయమార్గమాని పలుకమి
యయయో వింతాయె వేం 39

పలుగాకిని కఠినుఁడ ని
శ్చలచిత్తుఁడగాను భక్తిజాడలెఱుఁగ ద
ప్పలువట్టక దయతోఁగను
మలఘుగుణాభరణ వేం. 40

భయమైనను నీపాద
ద్వయ మెదగిలించి కేశవాయని నుడువన్
జయమగు నెల్లరకును హరి
హయ వినుతచరిత్ర వేం. 14

చందనముల దినకుబ్జను
సుందరతర రూపమొసఁగి సూనాస్త్రక్రియన్
బొందుగఁ దేల్చితివని ని
న్నందురు బుధజనులు వేం. 42

ముందుగఁ గాలయవను ముచి
కుందునిచే బొలియఁజేసి కోరినపదవిన్
బొందించి మించితని ని
న్నందురు కోవిదులు వేం. 43

అంబుజములు రవిహిమకర
బింబము నుత్పలచయంబు బీదజనము వి
త్తంబుంబలె నినునేని
త్యంబును గోరెదను వేం. 44

భవ్యుఁడవు యోగిజనతా
సేవ్యుఁడవు విరించి చంద్రశేఖర ముఖసం
భావ్యుఁడవు దివ్యుఁడవు నిజ
మవ్యయుఁడవు నీవు వేం. 45

కలలోన నిన్ను నెఱుఁగని
మలినాత్ముఁడా పదనురమాధవ యనుచున్
దలఁచిన గుణమెన్నకనీ
పలరుచి రక్షింతు వేం. 46

పలికించు వాఁడవీవే
పలికెడు వాఁడవునునీవె పరమాత్మభవ
ద్విలసన గుణములు నుడివెద
నలరుచు దయఁజూడు వేం. 47

సులభుఁడవును దుర్లభుఁడవు
తెలిసినయెడఁ దెలియకున్నది విజులకైనం
బలిభంజన కరిరంజన
యలఘు గుణాభరణ వేం. 48

రమ్మంటివో తెమ్మంటివో
సమ్మతిభవరోగ ముడుపఁజాలెద వభయం
బిమ్మంటి నీకిదియసా
ధ్యమ్మా కాదంటి వేం. 49

ఘనపాంచజన్యమును నీ
వనువుగ ధరియించి వైరియెడరులడఁగఁగా
మునుకొని మొరయింపుముని
న్ననుదినము నుతింతు వేం. 50

బంధురకోపాన్వితరిపు
బృందభూరిభ్రమణ వల్లకీగ్రీష్మంబా
నందకము నందిమదరిపు
లందఱ మ్రిందింపు వేం. 51

త్వరను సుదర్శననామక
పరిపంథిక్రూర దానవప్రాణసదా
చరఫణిచక్రముఁగొని రిపు
హరణము గావింపు వేం. 52

కామాద్వైరి షట్కము
పైమించుచు నున్నదిపుడు పడనడుపుముసీ
శ్రీమోదకీ గదాహతి
నామోదముతోడ వేం. 53

సీతాస్తంభ రత్నంబును
వైకుంఠుని హృదయనాసి వైయనురాగ
శ్రీకింగుదురైతివని సుగు
ణాకర వినుతింతు వేం. 54

కరిరాజ వరదవిష్ణూ
గరుడధ్వజచక్రపాణికంసవిరోధీ
మురహర కేశవ మాధవ
హరికృష్ణ ముకుంద వేం. 55

అజగరదానవ వధనగు
నిజతేజోమహిమ జూచినిను నరుఁడనఁగా
వ్రజజనములో లిఁదలఁచిరి
యజుఁడవనుచుఁ గృష్ణ వేం. 56

స్ఫురదురు తావకపాదాం
బుఁరుహద్వయ మెదనునిలిపి పూజించితివే
మరుమానసి కముగాఁబుర
హరవినుత చరిత్ర వేం. 57

వరదుఁడవని నద్భక్తిని
గరిమొగలిడ మకరిశిరము ఖండించిభవ
త్కరుణను నిరువుర మనుచుట
యరుదామోఁ గదయ్యా వేం. 61

సోమకుఁడు సకలవేద
స్తోమముహరియించి జలధిఁజొచ్చినవానిన్
వే మడియించితి మీనవు
వై మహిమ మెలంగ వేం. 59

సురలును దనుజులు జలనిధి
దరువఁగ మందరముగ్రుంగు తఱికూర్మమవై
భర మూనిసురలఁ బ్రోచితి
వరి దానవులడఁగ వేం. 60

కనకాక్షుఁడు నినువెదకెద
ననుకొని వసుమతినిజుట్ట నాతనిగిటివై
కినుక నడఁచితాల్చితివే
మనఁగల కుతలంబు వేం. 61

డింభకుఁ బ్రహ్లాదుని శ్రీమ
దంభి హిరణ్యకశిపుఁడను దైత్యుఁడడఁపఁగా
స్తంభమున దోఁచునరహరి
యంభోజదళాక్ష వేం. 62

కురుచవగుచు బలినిద్రిపద
ధరణీదానంబుగోరి దానవ సంప
ద్ధరణము జేయుచు మించితి
వరయఁద్రివిక్రమత వేం. 63

ఇరువదియొక పరి భూపుల
నరకుచు శ్రీపరశురామ నామమున ధరా
మరుల కివసి యొసఁగితివో
హరిపద్మ దళాక్ష వేం. 64

హరువిల్లువిరచి భూమిజ
పరిణయమై పంక్తిగళుని బరిమార్చిన పాం
డుర కీర్తివి శ్రీరామా
హరవర్ణితనామ వేం. 65.

బలియుఁడు బలరాముఁడు నా
వెలసిసుధాశన విరోధివిదళనమున భా
సిలి రేవతివరియించిన
హాలధర గోత్రధర వేం. 66.

పురదానవ హరణార్థము
గిరిశునకు న్దోడుపడుట కీర్తిదమని ఖే
చరులు మొరవెట్టబౌద్ధత
నరయ వహించితివి వేం. 67.

ఖలులధికుల గుచునచలా
వలయము వెస నాక్రమింప వారినడఁపఁగా
నిలకల్కివికాఁబోయెద
వలఘుమతినవ్వరద వేం. 68.

ధరణిజనియించి కంసా
ద్యరులనుహరియించి మించియాభీర స్త్రీ
ల రతులఁ దేల్చినకృష్ణా
హరపంకజనాభ వేం. 69.

దక్షావిల సత్కౌస్తుభ
వక్షాశకటాఖ్య దైత్యవారణ నవహ
ర్యక్షాత్రితశ పక్షిముఖా
ధ్యక్షా రిపుశిక్ష వేం. 70.

ధీరాముని జనహృదయ వి
హారావిధి రుద్రవందితాఖిల సుగుణో
దారా రాత్రించర సం
హారా సువిచార వేం. 71

శ్రీదాపురుహూతార్చిత
పాదావతభక్తలోక బంధుర కలుష
చ్ఛేదానిఖిల త్రిదశా
హ్లాదాహతభేద వేం. 72

ఈశారాత్రించరగళ
నాశాపోషిత గజేంద్ర నవ్యాంబుదసం
కాశాగుణపూరిత సక
లాశాలక్ష్మీశ వేం. 73

సీతాతరుణీ నేతా
వాతాశనవిని శివాభివందితగుణ సం
ఘాతా శుచికీర్తి ప్రి
ఖ్యాతానిర్ణేత వేం. 74

రంగాకల్పిత తార్క్ష్యతు
రంగాసత్యాం తరంగ రాజత్కరుణా
పాంగా నత సురపతి స
ర్వాంగా రిపుభంగ వేం. 75

మాయలను మానిదయతోఁ
జేయంగల పనులనెల్లఁ జేయుము నేమం
గాయికిఁ దెల్పిననీపై
న్యాయమగోపించు వేం. 76

పెద్దవనివేడఁగను నా
వద్దకురా వైతి రోటనినువడఁగట్ట
స్మృద్దులను జేరి గ్రోచితి
పెద్దర నీగుణము వేం. 77

నీవే దేవుఁడ వనుచును
నీవేరక్షకుఁడవనుచు నిక్కంబనుచు
న్నే వింటినిన్ను వినుతుని
యావల మరిగలరె వేం 78

అమలిన పదపంకేజ
భ్రమరీకృతయోగి వరవిరాజిత చిత్తా
సముచిత కరుణోదాత్తా
యమితగుణాయత్త వేం. 79

దశదిగ్విలాసినీశ్రుతి
విశదీకృత నైజ కీర్తివిస్ఫురితవల్లీ
కిసలామాంబుజ భసలా
యసదృశ ధృత్యాచల వేం. 80

నేనునిను నమ్మిభక్తిని
దైనందినపూజ సలిపితడబడిక ''యని
త్యానిశరీరాణి'' యనుచు
ధ్యానింతును గావు వేం. 81

తినలేదా బలుసాకని
నినునేనన నిజముబల్కు నిష్ఠురమనుచున్
వినినాయెడ దోసము లే
దని కనికరముంచు వేం. 82

వలపున గోపాంగనలను
    బలుమరు మరుకేళిఁదేల్చి వలసినవాతిన్
    జలమూనిముక్కఁ గోయుట
    యలవాటా ! నీకు వేం. 83

కలవనిసకలాగమములు
    తెలుపును ఘోషించి నిజము తేటపడఁగ నీ
    యెదుగైనఁ గనులఁజూడక
    యలవగు నానమ్మ వేం. 84

వగవాని సోదరునకీ
    వగణితసామ్రాజ్య మిచ్చితనుచును నినునే
    మొగమోటము పెట్టెదనని
    యగపడ వెటుగాదు వేం. 85

దీనార్ధి కల్పభూజా
    భానుసహస్రైకతేజ భవవినిముఖ స
    మ్మానితసుగుణ సమాజా
    యానత సురరాజ వేం. 86

కారుణ్యమూని వాంఛిత
    మే రీతినొసంగిసతము నేలెదవో సదా
    చారా కౌస్తుభవిలస
    ద్ధారా నగధీర వేం. 87

కరుణాసముద్రుఁడవు నీ
    చరణములను గొలుచు భక్తజనముల కోర్కెల్
    త్వరలోఁ జేయుచుంటుదా
    యరుదా నానుడువు వేం. 88

నిర్మల చిత్తుండై యే
కర్మంబులనేని నరుఁడు కంజాక్ష నిను
న్మర్మంబు లేక తలఁచిన
నర్మిలి రక్షింతు వేం. 89

కుక్షిస్థసకల భువనా
పక్షిప్రభుగమన దనుజవన్యవిదహనా
చక్షుఃశ్రుతీశ శయనా
అక్షివిజిత నలిన వేం. 90

భరమేమి గరుఁడొకరుఁడు
కరువలిసుతుఁ డొకఁడు గలుగఁగావిచ్చేయన్
సరిరమ్ము తెలిసెనంగతి
యరమర లేకమాను వేం. 91

మటుమాయ సేయునీపద
తటినీజీవనము నిఖిలదాసాఘములన్
యెటుసేయ లేవునీవిఁక
నటమటఁ బెట్టకుము వేం. 92

దుష్టుల శిక్షించెదవని
శిష్టుల రక్షింతువనుచుఁ జెప్పగనేలా
స్పష్టముగ మ్రోసెనిగమము
లష్టదిశాంతముల వేం. 93

రావాయీనా భక్తుల
సేవలుగొని మేము మున్నుఁ జేసిన సుకృతి
న్దేవరకు బుద్ధరూపము
హోవెలసెను గాక వేం. 94

దురితతమో భాస్కరుఁడవు
శరణాగత వత్సలుఁడవు శాశ్వతుఁడవు నీ
కొఱకు వినుతింపవలదా
వారికరుణాల వారి వేం. 95

వగ లేదు నీకునాయెడ
తగవునుదప్పవు సభక్తి తాత్పర్యముతో
మిగులనినుఁ జూడవేడిన
నగపడ వేమయ్య వేం. 96

సంకల్ప మాత్రమున నీ
పంకజ గర్భాండవితతి ప్రభవించుఁగదా
కింకరుని బ్రోచుచో నీ
కంకిలి యేమయ్య వేం. 97

దుగ్ధాబ్ధి శయన వనద
స్నిగ్ధమహోత్తర శర్కరసిత నలినాక్షా
దగ్ధాఖిల కిల్బిష స
మ్యగ్ధగర్వత్రి హిమాద్రి వేం. 98

గర్భస్థాబ్జభవాండా
నిర్భాగ్యాసురనిశీకి నీమాగ్రాండా
నిర్భిన్నకలుష ప్రహ్లా
దార్భకపరితోష వేం. 99

పెద్దనిను నమ్మినారి వి
పద్దశ యెప్పుడునుజేరఁ బాల్పడమిసిదా
సద్దణఁగి పోవుసటగద
యద్దిర నీమహిమ వేం. 100

## అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము.—

చెలికాని లచ్చారావుగారు,

(సంపాదకులు.)

| | |
|---|---|
| జాహ్నవీమాహాత్మ్యము (ఏనుఁగు లక్ష్మణకవి) | 0-10-0 |
| సీమంతినీకళ్యాణము (పెనుమళ్ళ సోమన్నకవి) | 0-10-0 |
| విజయనందనవిలాసము (మంగళగిరి ఆనందకవి) | 0-10-0 |
| వాల్మీకిచరిత్రము (రఘునాథ భూపాలుఁడు) | 0- 8-0 |
| రంగనాథరామాయణము (కాచభూపతి, విఠ్ఠలరాజు) | 1-0-0 |
| శ్రీరంగమాహాత్మ్యము (కట్టా వరదరాజేంద్రకవి) | 0-12-0 |
| సారంగధరచరిత్రము (కూచిమంచి తిమ్మకవి) | 0- 8-0 |
| మదనగోపాలశతకము. | 0- 2-0 |
| మహిజామనోహరశతకము. | 0- 2-0 |
| వేంకటాచలనిలయశతకము. | 0- 1-0 |
| నమశ్శివాయశతకము. | 0- 1-0 |
| చిత్రాడవేంకటేశ్వరశతకము (సంస్కృతము) | 0- 2-0 |

వలయువారు, కార్యదర్శి:—

అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము,

చిత్రాడ; పిఠాపురంపోస్టు, గోదావరిజిల్లా.

## [illegible]

[illegible]

(సంపాదకులు.)

[illegible] మాహాత్మ్యము ([illegible]) 0-10-0

[illegible] ([illegible]) 0-10-0

[illegible] ([illegible]) 0-10-0

[illegible] (రఘునాథ [illegible]) 0-8-0

రంగనాథ రామాయణము ([illegible]) 1-0-0

శ్రీరంగమాహాత్మ్యము ([illegible]) 0-12-0

[illegible] చరిత్రము ([illegible]) 0-8-0

[illegible] శతకము. 0-2-0

[illegible] శతకము. 0-2-0

[illegible] శతకము. 0-1-0

[illegible] 0-1-0

[illegible] శతకము ([illegible]) 0-2-0

[illegible] —

[illegible]

[illegible]

# — శ్రీ రామవిలాసగ్రంథమాలిక —

## నవలలు.

| | | |
|---|---|---|
| 1. ప్రభాతము. | ... | రు 0—12— |
| 2. వినోదిని (ప్రథమభా) | ... | 0—2— |
| 3. వినోదిని (రెండవభా) | ... | 0—12— |
| 4. ప్రేమలత. | ... | 0—8— |
| 5. పరుసవేది. | ... | 0—8— |
| 6. మయసభ | ... | 0—10— |
| 7. అపూర్వప్రతిభ. | ... | 0—10— |
| 8. కాంచనమాల. | ... | 0—3— |
| 9. రోహిణి. | ... | 0—2— |
| 10. రత్నపురి. | ... | 0—2— |
| 11. మాయ. | ... | 0—6— |
| 12. చాందసుల్తాన. | ... | 0—10— |
| 13. పాణిగ్రహణము. | ... | 0—1— |
| 14. సహృదయ. | ... | 0—4— |
| 15. చినరంగరావు | ... | 0—6— |
| 16. హాసకాచరిత్రము | ... | 0—8— |

## ఇతరగ్రంథములు.

| | | |
|---|---|---|
| 17. బదిరీతులు. | ... | 0—4— |
| 18. శ్రీనీతిపద్యరత్నావళి | ... | 0—4— |
| 19. రాయలరాజనీతి. | ... | 0—4— |
| 20. ఐరోపామహాసంగ్రామము | ... | 0—2— |
| 21. తురంగము. | ... | 0—1— |
| 22. గోపా. | ... | 0—8— |
| 23. మల్లెమొగ్గ | ... | 0—1— |
| 24. నాయకులకర్తవ్యము. | ... | 0—8— |
| 25. ఆంధ్రపరిశోధక మహామండలిచరిత్ర & ముద్రితాముద్రితగ్రంథములపట్టిక. | | 0—8— |

వలయువారు, మానేజరు;— శ్రీ రామవిలాస ప్రెస్,
చిత్రాడ, పిఠాపురంపోస్టు, గోదావరిజి